జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 30 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 325 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:20 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ
### కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ

న్యూఢిల్లీ,జనవరి 29(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి మిగతా1 2లో..

## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి పనులు
### ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయండి : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్,జనవరి 29: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తి అయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అధికారులను ఆదేశించారు. మిగతా 2లో..

# భక్తజన సంద్రంగా మేడారం

### లక్షలాదిగా తరలివస్తున్న జనం
### ఇప్పటికే 80 లక్షల మంది దర్శనం
### రాత్రికి కోటికి మించే అవకాశం

- శాశ్వత అభివృద్ధికోసం మరో 41 ఎకరాల భూసేకరణ
- శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మౌళిక సదుపాయాలు
- జంపన్నవాగు నిరంతరంగా పారేలా అన్ని రకాల చర్యలు
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కల వెల్లడి

మేడారం,జనవరి 29(ప్రజాజ్యోతి): మేడారం సమ్మక్క–సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడారంలో మీడియాతో మాట్లాడిన మంత్రి మాట్లాడుతూ, గురువారం దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. మిగతా 2లో..





## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

- దేశంలనే అతి పెద్ద గిరజనుల పండగ
- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం
- కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు

మేడారం,జనవరి 29(ప్రజాజ్యోతి): మేడారం సమ్మక్క–సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మిగతా 12లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు

- నేడువిచారణ చేపడతామని వెల్లడి
- నేటి విచారణకు నేను రాలేను
- మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా
- ఇకముందు విచారణకు సహకరిస్తా
- నోటీసులను ఎర్రవల్లికి పంపించండి
- విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి
- సిట్ నోటీసులకు కేసీఆర్ సమాధానం



హైదరాబాద్, జనవరి29(ప్రజాజ్యోతి): ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ మిగతా 2లో..

## కక్షసాధింపు చర్య

- ఇది ప్రతీకారం తప్ప మరోటి కాదు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు
- కేసీఆర్‌కు నోటీసులపై మండిపడ్డ బీఆర్ఎస్
- కక్షపూరిత రాజకీయాలకు పరాకాష్టగా విమర్శలు
- రేవంత్ ప్రభుత్వ తీరుపై హరీష్ రావు ఆగ్రహం
- మండిపడ్డ పలువురు మాజీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్,జనవరి 29(ప్రజాజ్యోతి): విచారణల పేరుతో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సామాజిక మిగతా 2లో..

## జీడీపీ 6.8శాతం నుంచి 7.2శాతం వృద్ధి

- పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే
- ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- అమెరికా, చైనాలపై ఆధారపడటం మంచిది కాదు
- టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, ఏఐల విషయంలో జాగ్రత్త పడాలి
- కేంద్రాన్ని హెచ్చరించిన ఆర్థిక సర్వే



న్యూఢిల్లీ, జనవరి 29(ప్రజాజ్యోతి): దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025–26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు మిగతా 12లో..

# అదృష్టంతో విజయం వరించదు

- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సీఎం రేవంత్



హైదరాబాద్,జనవరి29(ప్రజాజ్యోతి): విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు మిగతా 12లో..

## మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి
# భూసేకరణ పూర్తి

- విమానాశ్రయాల అథారిటీకి భూముల అధికారిక అప్పగింత
- కాకతీయ కళ ఉట్టిపడేలా విమానాశ్రయం నిర్మిస్తామన్న రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్, జనవరి 29(ప్రజాజ్యోతి): వరంగల్ మామునూరు విమానాశ్రయ అభివృద్ధి కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. సేకరించిన భూములను నేడు బేగంపేట్ విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర పౌర విమానయాన మిగతా 12లో..



## అంతరాయం లేకుండా రాష్ట్రంతో విద్యుత్ సరఫరా

- రాజస్థాన్, గుజరాత్ విధానాలు అధ్యయనం చేయాలి
- పునరుత్పాదక ఇంధన రంగాల పనులు వేగవంతం చేయాలి
- ఉస్మానియా తదితర ఆస్త్రులు నిర్మాణం వేగంగా సాగాలి
- అధికారులతో సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు సూచన

హైదరాబాద్,జనవరి 29(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మిగతా 2లో..



# సంపాదకీయం

## తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గు చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

# భక్తజన సంద్రంగా మేడారం

మొదటిపేజీ తరువాయి..

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ పక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. క్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యత ను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ. 2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప?లక్నవరం?జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్-లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు. నివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.



# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి పనులు

మొదటిపేజీ తరువాయి..

స్థానిక కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులను ప్రారంభోత్సవ కార్యక్రమాలలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. గురువారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన 11 వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్



మొదటిపేజీ తరువాయి..

సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు. సిట్ అధికారులు గురువారం తనుకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లిహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, బాధ్యతగల పౌరుడిగా సిట్ విచారణకు పూర్తిగా సహకరిస్తాను అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

# అంతరాయం లేకుండా రాష్ట్రంతో విద్యుత్ సరఫరా

మొదటిపేజీ తరువాయి..

అధికారులను ఆదేశించారు. అలాగే, పునరుత్పాదక ఇంధన రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాలని, ప్రాజెక్టుల అమలులో నిర్ణీత కాలపరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన, వైద్య ఆరోగ్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమలు, మైన్స్, టిజిఐఐసి, భారత ఫ్యూచర్ సిటీ , ఇరిగేషన్,



మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, మూసీ సుందరీకరణ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తదితర శాఖల పనితీరుపై విభాగాల వారీగా గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, టిజి ట్రాన్స్‌కో, టిజి జెన్‌కో, టిజి ఎస్‌పిడిసిఎల్, టిజి ఎన్‌పిడిసిఎల్ విభాగాలలో కొనసాగుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల పురోగతి, అలాగే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో విద్యుత్ రంగంలో అమలవుతున్న విధానాన్ని పరిశీలించి మన రాష్ట్రంలో కూడా వివిధ డిస్కంలలో అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతిపై సి.ఎస్ కు వివరించారు.

# కక్షసాధింపు చర్య

మొదటిపేజీ తరువాయి..

మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని కేటీఆర్ వెల్లడించారు. ఇది విచారణ కాదు.. ఇది ప్రతీకారం. ఇది న్యాయం కాదు.. ఇది రాజకీయ దురుద్దేశం. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది.'చావు నోట్లో తలబెట్టి.. కేసీఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం' అని కేటీఆర్ అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తాం. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు.. ప్రజల తీర్పుతోనే రాస్తారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీచేయడంపై ఆ పార్టీ వర్గాలు మండిపడ్డాయి. ఇది పూర్తిగా కక్షపూరిత రాజకీయమని విమర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలకు పరాకాష్ఠ అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని హెచ్చరించారు. ఈ మేరకు హరీష్‌రావు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్‌రావు తన పోస్టులో పేర్కొన్నారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలంపాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం అంటే సూర్యునిపై ఉమ్మి వేసే ప్రయత్నమేనని మండిపడ్డారు. పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు, సిట్ పేరుతో నోటీసులు జారీచేయడం రేవంత్ రెడ్డి చిల్లర, చౌకబారు రాజకీయాలకు పరాకాష్ట అని హరీష్‌రావు విమర్శించారు. ఇలాంటి రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందవచ్చని భావించడం రేవంత్‌రెడ్డి రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. చరిత్రను సృష్టించిన నాయకుడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని హరీష్‌రావు మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు ఇదే నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ అధికార దుర్వినియోగనికి పరాకాష్ట అని మండిపడ్డారు. పరిపాలన విధివిధానాలు తెలియని వాళ్లు పాలకులుగా ఉ ఒడటం దురదృష్టకరమని.. నియంతృత్వ పోకడలకు ప్రజలే అడ్డుకట్టవేస్తారని క్రాంతి కిరణ్ అన్నారు. కేసీఆర్ కీర్తిని దిగజార్చాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ నోటీసులు జారీ చేసిందని మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ తెచ్చిన ధీరుడికి కేసులు, కొట్లాట, కోర్టులు కొత్తకాదు అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడిన వీరుడు కేసీఆర్. ఈ కాంగ్రెస్ నేతల సిట్, బొట్‌లకు భయపడబోరన్నారు. న్యాయస్థానాల మీద, వ్యవస్థ మీద నమ్మకం ఉ ఒదన్నారు. కమిషన్లు, సిట్‌లు, కేసులులకు అదరం బెదరమన్నారు. బొగ్గు స్కాంపై సమాధానం చెప్పలేకనే సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపారని మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్ష్య సాధింపు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కాంల నుంచి దృష్టి మళ్లించేందుకే సిట్ నోటీసులు ఇచ్చిందని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు సింహాల్లా గర్జిస్తూనే ఉంటారు. కేసీఆర్ వెంట తెలంగాణ సమాజం అంతా ఉంది. మీ కేసులకు, నోటీసులకు భయపడేది లేదు. అక్రమ కేసులపై ప్రజా క్షేత్రంలోనే బీఆర్ఎస్ తేల్చుకుంటుందని స్పష్టం చేశారు.

**LOSS OF DOCUMENTS**

Notice is hereby given to the general public that the original title documents pertaining to the below mentioned property have been lost/misplaced and are not traceable despite diligent search. Property Details: All that the piece and parcel of bearing Residential Open Plot No.53, in Sy.No's. 67/అ1,67/అ2, & 67/అ3, admeasuring area which is Equivalent to 1350.0 Sq.Fts, or 150.00 Sq.Yds, or 125.41 Sq.Mts. Situated at Allipur Village, Zaheerabad Under Municipality Zaheerabad Mandal, Sangareddy Dist, T.S. Bounded by: NORTH : PLOT NO.52. SOUTH : PLOT NO.56. EAST : PLOT NO.54 WEST : 20'-00" WIDE ROAD

## ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎగిరేది కాషాయ జెండానే





**– జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితీష్ వెల్లడి**
**– బిఆర్ఎస్ నుంచి బిజెపిలో బారి చేరికలు**

**ఖానాపూర్ జనవరి 29 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని జిల్లా బిజెపి అధ్యక్షులు రాథోడ్ రతీష్ ధీమా వ్యక్తం చేశారు ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఎంపిక సందర్భంగా 12 వార్డుతోపాటు పలువురు భారీగా బి ఆర్ఎస్ కు చెందిన నాయకులు కార్యకర్తలు రితిష్ రాథోడ్ ఆధ్వర్యంలో గులాబీ కండువా తీసి కాషాయ కండువా కప్పుకున్నారు ఇందులో 12వ వార్డు ఇంచార్జ్ బండపల్లి ప్రకాష్ గౌడ్ తో పాటు 45 మంది కార్యకర్తలు గురువారం పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ సీనియర్ బిజెపి నాయకులు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ జిల్లా కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ అంక మహేందర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ ఎనగందుల నారాయణ బిజెపి ఖానాపూర్ మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ సురేష్ తోపాటు పార్టీలో చేరిన కనకయ్య రాజు సత్యం గౌడ్ లక్ష్మణ్ రాము రాజశేఖర్ గౌడ్ అరుణ్ మల్లేష్ సురేష్ నరేష్ గౌరీ శంకర్ నాగరాజు సాయికుమార్ వంశీ రాజు ఆనంద్ మోహన్ జితేందర్ సింగ్ బళ్ళు విక్రం సింగ్ రాహుల్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు ఎన్నికల్లో వ్యూహాత్మకంగా పనిచేసే మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ నాయకులను కార్యకర్తలను కోరారు

## శ్రీశ్రీశ్రీ వెంకట లక్ష్మీనరసింహ స్వామి తృతీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఆహ్వానం



**ఖానాపూర్ జనవరి 29 (ప్రజాజ్యోతి) :** ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం నృసింహం బిషణం భద్రం మృత్యు మృత్యు నమామిహం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పవిత్ర ఉత్తరవాహిని గౌతమి తీరా శ్రీరామ్ నగర్ గుమ్ముల వాడలో గల శ్రీ శ్రీ శ్రీ వెంకట లక్ష్మి నరసింహ స్వామి తృతీయ వార్షికోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి ఈనెల 31 శనివారం నుంచి ఫిబ్రవరి 1 ఆదివారం వరకు వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు నిమ్మగడ్డ శ్రీనివాస్ శర్మ నిమ్మగడ్డ ప్రసాద్ పంతులు వేద పండితులు విష్ణు పట్ల రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో జప హోమ యజ్ఞదులు నిర్వహిస్తారని ఆలయ కమిటీ అధ్యక్షులు గాండ్ల నరసయ్య కార్యదర్శి అల్లాడి ఉదయ్ ఉపాధ్యక్షులు పసుపుల ప్రణయ్ కోశాధికారి ఆదిముల్లా అక్షయ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఆహ్వానం :** వార్షికోత్సవం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్‌ను గురువారం క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానికి రావలసిం దిగా ఆలయ కమిటీ ఆహ్వానించి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ గ్రామ బుద్ధి కమిటీ అధ్యక్షులు సతీష్ రావుకేష్ పాండే మైలారపు గంగాధర్ లాండేరి గోపి డబ్బా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు ఫిబ్రవరి 1న మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీనరసింహస్వామి కృపకు పాత్రులు అవ్వాలని కోరారు.

## భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నూతన 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన సబ్ ఇన్స్పెక్టర్ సెగ్యం వెంకటేష్

**గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరం ఉండాలి**



**వాంకిడి,జనవరి 29(ప్రజాజ్యోతి) :** తిరాణి ఎస్ఐ మాట్లాడుతూ యువత ఉపది ఉద్యోగ అవకాశాలు. సాధించాలి మరియు విద్యలో ముందుఉండి సమాజ అభి వృద్ధి కి తోడుపడాలిఅన్నారు ముఖ్యంగా గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని అన్నారు దేశ సేవలో మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు చదువుతోదేశం అభివృద్ధి చెందుతుందని యువత చేతులోనే దేశ భవిష్యత్తు అభివృద్ధి చెందు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మలాశ్రీ మరియు పోలీసు సిబండి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 29, ప్రజా జ్యోతి :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కేపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి వివేక్





**మంచిర్యాల, 29, జనవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం, అక్కేపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గురువారం అక్కేపల్లి గ్రామంలో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కలగాలని అమ్మవార్లను ప్రార్థించారు. గ్రామస్తులు మంత్రికి స్వాగతం పలికారు. జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రిఅభినందించారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ డిసిసి శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఎల్ ఓసి చెక్కు అందజేత

**– ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్**



**లక్ష్మణ చాంద, జనవరి 29 (ప్రజా జ్యోతి) :** మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన వన్నెల శరణ్యకు ఎల్ఓసి చెక్కును గురువారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతూ రాచాపూర్ గ్రామానికి చెందిన వన్నెల శరణ్య గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమె పరిస్థితిని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మాజీ డిసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును ఆమె తండ్రి వన్నెల దేవన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచాపూర్ గ్రామ సర్పంచ్ భూసి ముత్యం, మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీ సర్పంచులు శాతం గంగారాం,ఉల్వాజి రాజు, మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, ఉప సర్పంచ్ పెద్దోళ్ల పోశెట్టి,వార్డు సభ్యులు రాకేష్, సుధీర్, గంగాధర్ మరియు గ్రామస్తులు వినోద్,రవి, శ్రీనివాస్, ముత్తన్న తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి సీఎం కప్‌కు ఎన్నికైన పీచర గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**లక్ష్మణ చాంద, జనవరి 29 (ప్రజా జ్యోతి) :** మండలంలోని పీచర గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అంజలి, యోగిత, మానస, మండల స్థాయి సీఎం కప్ పోటీలో పాల్గొని కోకో గేమ్‌లో వీరు ద్వితీయ స్థానంలో బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎన్నిక కావడంతో వీరిని గురువారం రోజున ఏంఈవో అశోక్ వర్మ, గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు సీట్ నోటీసులు ఇవ్వడం అవివేకం

**అసెంబ్లీ టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్**



**ఖానాపూర్ జనవరి 29 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషిచేసి అష్ట కష్టాలు పడి ప్రాణాలను సైతం తెగించి సాధించి పది సంవత్సరాలు సుపరిపాలన చేసిన తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం తెలంగాణను అవమాన పరిచినట్టేనని నిర్మల్ జిల్లా ఖానాపూర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ ప్రకటనలో ఖండించారు ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ ను ఇరికించి కక్ష సాధింపు చర్యలతో కుటుంబాన్ని జైలుకంపాలని చూస్తున్నారని అన్నారు అమలు కానీ మోసపూరిత హామీలతో గద్దనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారని జాన్సన్ నాయక్ అన్నారు.

## జాతర విజయవంతానికి ప్రజానీకం తోడ్పడాలి

**– గంగాపూర్ జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్త్: జిల్లా ఎస్పీ**
**– ఆలయ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు పరిశీలన**
**– పకడ్బందీ ఏర్పాటు చేయాలనీ పోలీస్ అధికారులకు సూచన: ఎస్పీ**



**ఆసిఫాబాద్, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** రెబ్బెన మండలం గంగాపూర్ లో ఈ నెల 31 నుండి రెండు రోజుల పాటు నిర్వహించే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరకు పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. గంగాపూర్ జాతర గురించి దేవాలయా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను, పార్కింగ్ స్థలాలు సందర్శించి జాతరను సాఫీగా నిర్వహించేందుకు కృషి చేయాలనీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. గుంపుల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు, సున్నిత ప్రాంతాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీసులకు సహకరించి, సూచనలను పాటించడం ద్వారా జాతర విజయవంతానికి తోడ్పడాలని ప్రజలను కోరారు. రెబ్బెన సీఐ సంజయ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు ఉన్నారు.



## డ్రైనేజీ పనులను పరిశీలించిన ఆర్.డబ్ల్యు. ఎస్ ఎస్ ఏఈ



**మమడ జనవరి 30 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పోన్కల్ గ్రామంలో గల ఇందిరమ్మ కాలనీలో గత 16 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డ్రైనేజీ, నీటి కాలువను నూతన పాలకవర్గం ప్రారంభించడంతో డ్రైనేజీ పనులను గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్ క్రాంతి పనులను పరిశీలించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో త్రాగినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మీ రాజారెడ్డి, వార్డు మెంబర్ సుధాకర్ రెడ్డి, కాలనీ వార్డు మెంబర్ నిమ్మ తోట గంగారెడ్డితో పాటు కాలని వాసులు ఉన్నారు.

## అరెపెల్లిలో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**మమడ జనవరి 30 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని అరెపల్లి గ్రామంలో రూ.12 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించే అంగన్వాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ జంగిలి రాజవ్వ భూమిపూజ చేశారు. గ్రామస్థుల సాకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఆమెతో పాటు ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్, పీఆర్ ఏఈ సంజయ్ తదితరులు ఉన్నారు.

## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**మమడ జనవరి 30 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామానికి చెందిన గంటడి స్వప్న కు అనారోగ్య కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం రూ.5,50,000/ల సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి చెక్కును బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల నాయకులు రాజేందర్, సన్నిత్ రెడ్డి, సృజన్, భోజన్నతో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**బేజ్జూర్ జనవరి 29 (ప్రజాజ్యోతి) :** మండలకేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో గురువారం ఎస్సై సర్తాజ్ పాషా ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్నా ప్రజాజ్యోతిదినపత్రిక యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు రెండవ రోజు కూడా కొనసాగింపు




**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 29 :** వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ప్రత్యేక శిబిరం గురువారం రెండవ రోజు ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆసిఫాబాద్ ఎన్ఎస్ఎస్ కన్వీనర్, ప్రిన్సిపాల్ కనకయ్య అధ్యక్షత వహించగా, ప్రోగ్రామ్ ఆఫీసర్ దేవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంబారా గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ, ఉపసర్పంచ్ జాడే సంతోష్ హాజరయ్యారు. కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అయిన విద్యార్థులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిన్నటి నుంచి ఒక వారం పాటు బంబారా గ్రామంలోనే ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఎన్ఎస్ఎస్ బృందానికి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే ఎన్ఎస్ఎస్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మెయిన్ రోడ్ నుంచి బంబారా గ్రామ పంచాయతీ వరకు, ఆశ్రమ ఉన్నత పాఠశాలతో పాటు ప్రతి వాడ, వాడలో తిరుగుతూ పరిశుభ్రత కార్యక్రమాలు, సామాజిక అవగాహన, సేవా కార్యక్రమాల ద్వారా గ్రామానికి సేవ చేయనున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు
- నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దేవరకద్ర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి గురువారం నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా,



స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉందని, అలాగే నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి గుంపులు కూడరాదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అనుమతించిన సంఖ్యలోనే వ్యక్తులు నామినేషన్ కేంద్రాల్లోకి ప్రవేశించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, దేవరకద్ర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగన్నతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 16వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా: ఆవుల ప్రతిభ జగదీష్

- 16వ వార్డు నుంచి కాంగ్రెస్ బరిలో ఆవుల ప్రతిభ
- వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు
- అభివృద్ధి హామీతో ఆవుల ప్రతిభ నామినేషన్

వనపర్తి ప్రతినిధి, జనవరి 29 (ప్రజా జ్యోతి): ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ రెండో రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా వనపర్తి మున్సిపల్ 16వ వార్డు పాతకోట నుంచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పాతకోట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆవుల ప్రతిభ నామినేషన్ దాఖలు చేశారు.





నామినేషన్ సందర్భంగా ఆమె తన అనుచరులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలతో కలిసి డప్పు చప్పుళ్లు, బాణాసంచాల మోతల మధ్య ఘనంగా ర్యాలీగా వెళ్లి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆవుల ప్రతిభ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 16వ వార్డు నుంచి తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతో పాటు, అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సహకారంతో 16వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు పారదర్శకంగా నిర్వహించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 29 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం పెబ్బేరులోని





మున్సిపల్ కార్యాలయం, కొత్తకోటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాలను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు ప్రచురించిన ఎన్నికల నోటీసు (ఫారం–1)ను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించేలా హెల్ప్‌డెస్క్‌ను సమర్థంగా నిర్వహించాలని, ఓటరు జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన ప్రతి నామినేషన్‌ను ఎప్పటికప్పుడు 'టి–పోల్' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించి సింబల్స్‌ను స్పష్టంగా చూపించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన పెబ్బేరు పురపాలికకు సంబంధించి పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో, కొత్తకోట పురపాలికకు సంబంధించి కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), సేకరణ (రిసెప్షన్), ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, విశాల ప్రదేశంలో సులభంగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా సాగాలి

- దేవరకద్ర నామినేషన్ కేంద్రాల పరిశీలనలో సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి, కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దేవరకద్ర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ రెండో



రోజు ప్రక్రియను సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని వారు నేరుగా పరిశీలించారు.

నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు హెల్ప్‌డెస్క్ ద్వారా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ దాఖలుకు అవసరమైన డాక్యుమెంట్ల చెక్‌లిస్ట్‌ను నామినేషన్ కేంద్రాల్లో ప్రదర్శించాలని, ఆ చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు.

నామినేషన్ల స్వీకరణకు జనవరి 30 చివరి తేదీ కావడంతో అభ్యర్థుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఎన్నికల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ కేంద్రాల్లో అదనపు సిబ్బందిని నియమించి క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని, నామినేషన్ వివరాలను రిజిస్టర్‌లో కచ్చితంగా నమోదు చేసి సమయాన్ని కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, పోలీస్ శాఖతో సమన్వయం పెంచి శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం ఎన్నికల నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు వెంటనే ప్రారంభించాలి

-రాయిచెడ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల
-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జనవరి 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండలం రాయిచెడ్ గ్రామంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం పరిశీలించారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాయిచెడ్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 61/1లో ఉన్న ప్రభుత్వ భూమి 25 ఎకరాల్లో ఈ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. స్థల పరిశీలన సందర్భంగా పాఠశాలకు అవసరమైన రహదారి సౌకర్యాలు,
తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ తదితర మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ముందుగానే కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో అత్యాధునిక హంగులు, ఆధునిక వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్



తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి భూవివాదాలు లేదా పరిపాలనా అడ్డంకులు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ప్రాజెక్టు సజావుగా అమలయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన నివాస విద్య అందించడమే లక్ష్యంగా జిల్లా పరిపాలన కృషి చేస్తోందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, ఉప్పునుంతల తహసిల్దార్ అద్దంకి సునీత, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ విజయం ఖాయం అభ్యర్థుల్లో నమ్మకం కనిపిస్తోంది

- 11 వ డివిజన్ లో నామినేషన్ పత్రాలను సమర్పించిన మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ బండమీదిపల్లి, రాజీవ్ గృహ కల్ప, గొల్ల బండ తండా, పాలిటెక్నిక్ కళాశాల ఏరియా నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరేపల్లి సురేందర్ రెడ్డి (ఎం ఎస్ ఆర్) గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాంటివని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో కనిపిస్తున్న ఉత్సాహం, నమ్మకం పార్టీ



విజయానికి సంకేతమని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేసే అభ్యర్థులే కాంగ్రెస్ పార్టీ బలం అని తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకు సురేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 11వ డివిజన్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ శాంతి భద్రతలపై నజర్

- రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన టూ టౌన్ పోలీస్

మహబూబ్‌నగర్, జనవరి 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యేజాజుద్దీన్ తెలిపారు.జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు రౌడీషీటర్లను పిలిపించి, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్



యేజాజుద్దీన్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో రౌడీషీటర్లు గానీ, ఇతర వ్యక్తులు గానీ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రశాంతతకు విఘాతం కలిగించే ఎవరిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సంబంధిత రౌడీషీటర్ల నుంచి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.1,00,000 విలువైన బాండ్‌ను సంబంధిత అధికారుల ఎదుట బంధపత్రంగా తీసుకున్నట్లు తెలిపారు.మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ యేజాజుద్దీన్ ప్రజలను కోరారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజల సహకరించాలి

-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి): నామినేషన్ కేంద్రాల వద్ద 164 బి ఎన్ ఎస్ ఎస్ (144 సి ఆర్ పి సి) సెక్షన్ అమల్లో ఉందని,200 మీటర్ల పరిధిలో ఎవరూ కూడా గుంపులు గుంపులుగా సూచించడంతో మున్సిపల్ కార్యాలయం చుట్టుపక్కల ఉన్న దుకాణాలను యజమానులు బందు చేసి శాంతి భద్రత పరిరక్షణకు సహకరించడం ఆశ్చర్యంగా ఉందని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. గురువారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ లో ప్రక్రియలో రెండవ రోజు నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులకే అనుమతి ఉంటుందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీలు, వాహనాల మైక్ వినియోగానికి





ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని సూచించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంతకు ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ కోరారు.మున్సిపల్ కార్యాలయం ముందు చుట్టుపక్కల ఉన్న దుకాణ యజమానులు పూర్తిస్థాయిలో దుకాణాలు బంద్ చేసుకొని నష్టపోవాల్సిన అవసరం లేదని మీ దుకాణాలను యధావిధిగా తెరుచుకొని వచ్చిన మీ యొక్క కస్టమర్లు ప్రజలు వారి యొక్క పని ముగిసిన వెంటనే అక్కడినుండి వెళ్లేటట్టుగా దుకాణాల యజమానులు బాధ్యత తీసుకొని రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు మీ దుకాణాల ముందు గుంపులు గుంపులుగా నిలపడకుండా అక్కడి నుండి పంపే బాధ్యత దుకాణ యజమానులు తీసుకొని షాపులను యధావిధిగా తెలుసుకోవచ్చు అని ఎస్పీ వినీత్ తెలిపారు. ఎస్పీ తో పాటు సిఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల లబ్ధికోసం డైవర్షన్ పాలిటిక్స్

- కె.సి.ఆర్‌కు సిట్ నోటీసులు - నిరంజన్ రెడ్డి మండిపాటు

వనపర్తి ప్రతినిధి, జనవరి 29 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే మున్సిపల్ ఎన్నికల ముందు కె.సి.ఆర్ కు సిట్ నోటీసులు జారీ చేస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఇది పూర్తిగా డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వనపర్తిలో తన నివాసంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చంద్రబాబు నాయుడు, వై.ఎస్.ఆర్ వంటి శక్తివంతుల కుట్రలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన కె.సి.ఆర్ కు ఈ కేసులు, విచారణలు వెంట్రుకతో సమానమని వ్యాఖ్యానించారు. నేడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ నాయకులు వై.ఎస్.ఆర్,చంద్రబాబు నాయుడు వంటి వారికంటే బలవంతులు కారని ఎద్దేవా చేశారు. ఎవరెస్టు శిఖరమంత ఎత్తుకు ఎదిగిన నాయకుడిని బలహీనపరచాలనుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర్ఖత్వమని విమర్శించారు. ప్రభుత్వం చేసే చిల్లర చేష్టల వల్ల ప్రజల్లో కాంగ్రెస్‌పై అసహ్యం పెరుగుతోందని పేర్కొన్నారు. కేసులకు భయపడేది లేదని, మున్సిపల్ ఎన్నికల్లో బలంగా పోటీ చేసి బి.ఆర్.ఎస్ జెండాను ఎగరవేస్తామని నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బరిగీసి బారాబర్ కొట్లాడుతామని బి.ఆర్.ఎస్ జండా ఎగరవేస్తామని నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బి.ఆర్.ఎస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల ఈ సందర్భంగా మాజీ శాసన మండలి చైర్మన్, వనపర్తి మున్సిపల్ ఇంచార్జ్ స్వామి గౌడ్ బి.ఆర్.ఎస్ పార్టీ తరపున పోటీ చేసే 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన ప్రజాసేవకులు, పార్టీకి విధేయులైన వారిని ఎంపిక చేశామని, ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఫోన్ ట్యాపింగ్ పేరుతో టీవీ సీరియల్ నడుపుతోందని, గూఢచార వ్యవస్థ ఈనాటిది కాదని పేర్కొంటూ కె.సి.ఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలకు రూ.2,500, ఆసరా పింఛన్లు రూ.4,000, తులం బంగారం, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, సకాలంలో యూరియా సరఫరా వంటి హామీలను ముందుగా అమలు చేసి తర్వాతే కాంగ్రెస్ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. సుపరిపాలన కోసం నిజమైన ప్రజా సేవకులను, పార్టీ విదేయులను వడపోసి ప్రకటించామని ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించి నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సి.పి.ఎంతో పొత్తు పట్టణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం బి.ఆర్.ఎస్ – సి.పి.ఎం పార్టీల మధ్య పొత్తు కుదిరిందని జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్



నందిమల్ల అశోక్ తెలిపారు. పొత్తులో భాగంగా సి.పి.ఎం పార్టీకి 18, 21 వార్డులు కేటాయించగా, ఆయా వార్డుల్లో పుట్ట ఆంజనేయులు, మదన్ పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు బి.లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్, గంధం బాలపీరు, గులాం ఖాదర్ ఖాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, వెంకట్ సాగర్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, నీలస్వామి, జానంపేట శ్రీనివాసులు, నందిమల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి దీప్తి రాకేష్‌రావుకు ప్రజల మద్దతు





**పరకాల, జనవరి 29, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల దీప్తి రాకేష్‌రావు ఇంటింటి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లగా, స్థానికులు సాదరంగా స్వాగతం పలుకుతూ మా ఓటు మీకే అంటూ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బండి వెంకటేష్, సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్సుద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బియా బాని, పడిదల వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి నాగరాజు, దగ్గు రాజేశ్వరరావు, ఎండి మంజుర్ అలీ, ఎండి ఖలీం, గందే అనిత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ బండారి కవిత కృష్ణ



**పరకాల జనవరి 29, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బండారి కవిత కృష్ణ కాంగ్రెస్ పార్టీని వీడుతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బండారి కవిత కృష్ణని ప్రకటిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు చెల్లించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి





**ఎల్కతుర్తి జనవరి 29 (ప్రజా జ్యోతి) :** ఆదివాసుల ఆరాధ్య దైవ లైన వనదేవతలు సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించిన ఎల్కతుర్తి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. చైర్మన్ సంతాజి మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలంతా వనదేవతల ఆశీర్వాదాలతో చల్లగా సుఖ సంతోషాలతో ఉండాలని వనదేవతల కృపతో ప్రజల జీవితాల్లో శాంతి సుభిక్షత సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ముప్పు మహేందర్, ముల్కనూర్ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి,ఆ దరి రవీందర్, గాంధీనగర్ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డి, బావు పేట బత్తిని రవీందర్ గౌడ్, పలు వురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ న్యూస్ పేపర్ డే సందర్భంగా పత్రికా విలేకరులకు ఘన సన్మానం




**దామెర, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** ఇండియన్ న్యూస్ పేపర్ డే(జాతీయ వార్త పత్రిక దినోత్సవం)ను పురస్కరించుకొని పత్రికా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న హనుమకొండ జిల్లా దామెర మండల విలేకరులను ఘనంగా సన్మానించారు. దామెర సర్పంచ్ గరిగె కల్పనకృష్ణమూర్తి, ఒగ్లాపూర్ సర్పంచ్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి నిర్వహించగా, పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే పత్రికా రంగం ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నిజాయితీతో, నిర్భయంగా వార్తలు అందిస్తూ ప్రజలకు స్వరం ఇచ్చే విలేకరుల సేవలు అమూల్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికల పాత్రికేయులు మన్నెం ఇంద్రారెడ్డి (ఆంధ్రజ్యోతి), వచ్చునురి శ్రవణ్ (ఈనాడు), కరివేద మహేందర్ రెడ్డి (ప్రజాజ్యోతి), పెంట రవి (ఆంధ్రప్రభ), ఏదుళ్ల విజేందర్ రెడ్డి (నవ తెలంగాణ), దామెర సునీల్ ( జన నిర్ణయం )పత్రికలకు చెందిన విలేకరులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఇందులో భాగంగా విలేకరులు మాట్లాడుతూ.. తమపై చూపిన గౌరవానికి ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిశీలక బృందం తనిఖీలు

కొత్తూరు పాఠశాల అధ్యాపక బృందాన్ని ప్రశంసించిన జిల్లా పరిశీలక బృందం





**రాయపర్తి జనవరి 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా పరిశీలన సిబ్బంది పరిశీలించారు. పాఠశాల పనితీరును ప్రశంసించారు తనిఖీ చేసిన సందర్భంగా పాఠశాల నిర్వహణ విధానాలు బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యసనా స్థాయి మౌలిక వసతులు , శుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పరిశీలనా బృందంలో సీనియర్ ఉపాధ్యాయుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో జిల్లా పరిశీలన బృందం పాఠశాల హాజరు రిజిస్టర్ ,బోధన దినచర్య ప్రణాళికలు, ఉపాధ్యాయుల దినచర్య, బేస్ లైన్ మెడ్ లైన్ నిర్మాణాత్మక మూల్యాంకనం , గ్రంథాలయం సైన్స్ ప్రయోగశాల, గణిత ప్రయోగశాల ,మైదానము కిచెన్ గార్డెన్ ,,బొటానికల్ గార్డెన్ తరగతి గది పరిశీలన విద్యార్థుల ప్రగతి పత్రాలను పరిశీలించింది. ఉపాధ్యాయుల పాఠ్యాంశాల ప్రణాళిక బద్ధంగా బోధిస్తున్నారని వారు గమనించారు తరగతి గదుల్లో బోధన జరుగుతున్న విధానం విద్యార్థులు పాల్గొనడం ప్రశ్నలు అడగడం సమాధానాలు చెప్పడం వంటి అంశాలు చూశారు .కొంతమంది విద్యార్థులకు పునరావృత బోధన సూచించారు.కొత్తూరు ఉన్నత పాఠశాల అభివృద్ధి దిశగా సాగుతుందని జిల్లా పరిశీలన బృందం అభిప్రాయ పడింది. ఉపాధ్యాయుల కృషి గ్రామస్తుల సహకారం ప్రశంసనీయం అని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమని వారి కృషివల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని కొనియాడారు. బండారి రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల తనిఖీలు జిల్లా పరిశీలన బృందం సభ్యులు శ్రీనివాస్ పాషా చిప్ప పరమేశ్వర్ అనంతగిరి అశోక్ మరియు ఫిజికల్ డైరెక్టర్ శంకర్ పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి విటోబా మాట్లాడుతూ పరిశీలన బృందానికి తగు సూచనలు సలహాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బాబు రావు ,కందగట్ల రమేష్ అరవింద్ , కూసూరి రమేష్ సర్వేశ్వర్, రమాదేవి ఉమాదేవి మేడం మరియు రాజేశ్వరి మేడం రజిత పిడి నరేష్ పాల్గొన్నారు.

## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్'పై సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు



- నమ్మవద్దని సూచన
- సీనియర్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ ఆవునూరి కుమారస్వామి

**వరంగల్ సిటీ, జనవరి 29(ప్రజాజ్యోతి) :** ఇటీవల సోషల్ మీడియాలో, కొన్ని ఆన్లైన్ పత్రికలలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై కొన్ని అసత్య, ఆధారరహిత ప్రచారాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ముఖ్యంగా క్లెయిమ్స్ తిరస్కరణలు, సేవల లోపం అంటూ వాస్తవానికి భిన్నమైన సమాచారం వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలు, పాలసీ దారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్‌కు చెందిన సీనియర్ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైసర్ ఆవునూరి కుమారస్వామి సూచిస్తున్నారు. కంపెనీపై వస్తున్న దుష్ప్రచారాలపై గురువారం మీడియా ముఖంగా వారు మాట్లాడుతూ 'స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్' దేశవ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్య భద్రతను అందిస్తున్న ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్డీఏఐ) నియమావళి ప్రకారం పని చేస్తున్న స్టార్ హెల్త్ సంస్థ, క్లెయిమ్ సెటిల్మెంట్‌లో పారదర్శకతను పాటిస్తూ, కస్టమర్లకు నిరంతర సేవలు అందిస్తోంది. భారతదేశపు మొట్టమొదటి అతిపెద్ద స్టాండలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ 'స్టార్ హెల్త్' అని, 20సం.లుగా కోట్లాది భారతీయుల నమ్మకాన్ని చూరగొని.. దేశవ్యాప్తంగా 14,000లకు పైగా నెట్వర్క్ హాస్పిటల్స్, 15,500పైగా ఉద్యోగులు, 950 బ్రాంచి ఆఫీసులు, 8లక్షలకు పైగా ఏజెంట్లు కలిగి ఇప్పటి వరకు 62,500కోట్ల రూపాయల క్లెయిమ్స్ సెటిల్ చేసిందని, 1కోటి 50లక్షల క్లెయిమ్స్ సెటిల్ చేసి పాలసీ దారుల నమ్మకాన్ని నిలబెట్టిన సంస్థ అని అన్నారు. ఎప్పటికప్పుడు హెల్త్ ఇండస్ట్రీలో వస్తున్న మార్పులను అన్వయించుకుంటూ పాలసీ దారులకు మెరుగైన సేవలు అందించడంలో స్టార్ హెల్త్ ముందువరుసలో నిలబడుతుంది. కావున సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారం నిజమే అన్న భావనతో ప్రజలు, కస్టమర్లు మోసపోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా కంపెనీ అధికారిక వెబ్‌సైట్, కస్టమర్ కేర్ లేదా అధికారిక ఏజెంట్ల ద్వారా స్పష్టత పొందాలని తెలిపారు. కొన్నిరకాల ఆన్లైన్ పత్రికలు, యూట్యూబ్ చానెళ్లు వ్యూస్ కోసం, పెద్ద కంపెనీపై ఆరోపణలు చేస్తే తొందరగా ఫ్రీ పబ్లిసిటీ వస్తుందని నిజానిజాలు తెలుసుకోకుండా, ఒక వైపే చూసి అదే నిజం అనుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇట్టి అసత్య ప్రచారాల వల్ల పాలసీ దారుల్లో అనవసర భయం ఏర్పడుతుందని, ఇది ఇన్సూరెన్స్ లాంటి కీలక రంగంపై తప్పు అభిప్రాయాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అందుకే వాస్తవాలను తెలుసుకుని, నమ్మదగిన వనరుల నుంచే సమాచారం స్వీకరించాలని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థలపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, సోషల్ మీడియా వినియోగంలో వ్యక్తులు కానీ, సంస్థలు కానీ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## గార్బేజ్ వర్నరబుల్ పాయింట్‌లలో చెత్త తరలింపు చేపట్టాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- 11వ డివిజన్‌లో క్షేత్ర స్థాయిలో ఆకస్మిక పర్యటన
- ములుగు రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని ఆదేశం






**వరంగల్ సిటీ, జనవరి 29(ప్రజాజ్యోతి) :** నగర పరిధిలోని గార్బేజ్ వర్నరబుల్ పాయింట్ (జీవిబి)లలో ఉదయం వేళల్లో చెత్త తరలింపు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా పరిధిలోని 11 వ డివిజన్ లో గల భద్రకాళి ఆలయ సమీపంతో పాటు బ్రాహ్మణ వాడ, ములుగు రోడ్డు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్, టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ భద్రకాళి ఆలయ ఆవరణలో క్షేత్ర స్థాయిలో సందర్శించి స్మార్ట్ సిటీ రోడ్డుపై అక్రమంగా ఆక్రమించిన నిర్మాణాలను తొలగించాలని, అలాగే ఆ ప్రాంతంలో పేరుకు పోయిన చెత్తను వెంటనే క్లియర్ చేయడంతో పాటు స్మార్ట్ రోడ్డు వెంట ఉన్న ఫుట్ పాత్ సమీపంలో ఉన్న పొదలను (బుషేష్) తొలగించాలని జవాన్ ను ఆదేశించారు. బ్రాహ్మణ వాడ ప్రాంతంలో ఇంటింటి చెత్త సేకరణ విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కమిషనర్ తడి పొడి చెత్త సేకరణను పరిశీలించి స్వచ్ఛ ఆటో కు చెత్తను వేరుగా అందించాలని స్థానికులకు సూచించారు. ఇదే ప్రాంతంలో నాలా ద్వారా ప్రభావితం అవుతున్న గృహాలను, పరిసరాలను సందర్శించి అక్రమంగా ఆక్రమించి నిర్మించిన గృహానికి నోటీసు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాన రహదారిపై గల గార్బేజ్ వర్నరబుల్ పాయింట్ (జీ వి బి) పాయింట్ ను పరిశీలించి ప్రతి రోజు ఉదయం సమయంలోనే చెత్త తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని సానిటరీ సూపర్ వైజర్ ను ఆదేశించారు. ములుగు రోడ్ లో ఉన్న పెద్ద నాలా బ్లాక్ అవడం వల్ల మురుగు నీరు రోడ్డు పైకి చేరుతున్నందున ఆ ప్రాంతంలో ఆక్రమణలు ఉంటే ర్యాంపులను తొలగించి నీరు సాఫీగా వెళ్ళిపోయేలా డ్రైన్ ను క్లీన్ చేయాలని, రోడ్డు పైన చెత్త వేసిన వారికి జరిమానాలు విధించాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఏసిపి ప్రశాంత్, డిఈ రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీనివాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్





**వర్ధన్నపేట జనవరి 29 ప్రజా జ్యోతి :** మున్సిపల్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి కిల్లు శివకుమార్ నాయుడు గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా జరుగుతోందా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు. నామినేషన్ల కేంద్రా లలో అభ్యర్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, హెల్ప్ డెస్క్‌ల పనితీరును పరిశీలించడంతో పాటు, టీ-పోల్ యాప్ ద్వారా ఎన్నికల సంబంధిత రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న విధానాన్ని కూడా అబ్జర్వర్ పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహశీ ల్దార్ విజయ్, నోడల్ ఆఫీసర్ నరసింహమూర్తి తదితర స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం

- కల్యాణ మహోత్సవంలో సర్పంచ్ దంపతులు



**ఆత్మకూరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్లలోని ప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ స్వామి వారికి కల్యాణ ఏర్పాట్లు చేయగా పుర ప్రముఖులు దగ్గర ఉండి కళ్యాణం నిర్వహించారు. ఉదయం శుభ ముహూర్తంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కళ్యాణం ఘనంగా జరిగింది. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణ కార్యక్రమం అనంతరం మహా ప్రసాద వితరణ చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు జరిగిన కార్యక్రమం వీక్షించడానికి వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చినట్టు ఆలయ కమిటీ తెలిపింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేశారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట పోలీస్ బందోబస్తు



**ఎల్కతుర్తి జనవరి 29 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం లోని దామెర గ్రామంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ మహా జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి ఎస్సై రాజు, వంగర ఎస్సై దివ్య, వేలేరు ఎస్ఐ సురేష్ నాయక్, ఎల్కతుర్తి ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ పోలీస్ బందోబస్తు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు. జాతర జరుగుతున్న 28, 29, 30, భద్రత చర్యలను మరింత కఠినంగా అమలు చేస్తామని పోలీసులు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులు ప్రజలు అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని సిఐ పులి రమేష్ కోరారు. సమ్మక్క సారలమ్మ గద్దెల మీదకు వచ్చేంతవరకు ప్రతి ఒక్కరు శాంతిభద్రతలు పాటిస్తూ పోలీసుల సూచనలను అనుసరించాలని ఆయన సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ భద్రత ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు.

## రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు

- మాజీ చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జనవరి 29, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజా రుడు రాజకీయాలకు, అధికార మదానికి నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్‌పై కక్షసాధింపు రాజకీయాలు సాగిస్తోందని ఆరోపించారు. పాలన చేతకాక ప్రతిపక్ష నాయకులను భయపెట్టడమే కాంగ్రెస్ అసలు అజెండాగా మారిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి వరకు ప్రతి అడుగులో ప్రజల కోసం పోరాడిన కేసీఆర్‌ను సిట్ నోటీసులతో భయపెట్టాలనుకోవడం భ్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ నిజాయితీ, నిబద్ధతపై ప్రజలకు ఎలాంటి సందేహాలు లేవని అన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు, విచారణల పేరుతో దాడులకు దిగుతోందని ఆరోపిస్తూ, ఇది ప్రజాస్వామ్యంపై దాడి కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తాకితే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకినట్టేనని, ఈ రాజకీయ వేధింపులకు గట్టి ప్రతిఘటన తప్పదని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు.

## దివ్యాంగులు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలి

- ఎస్ ఆర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయ పర్తి,జనవరి 29 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియంలో గురువారం జరుగుతున్న 8వ తెలంగాణ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ - 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి. ఈ ఛాంపియోషిప్ లోఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20,000 రూపాయలు స్పాన్సర్షిప్ చేయడం జరిగింది. ఈ ఛాంపియన్ షిప్‌లో విజయం సాధించిన దివ్యంగా క్రీడాకారులు ఫిబ్రవరి నెలలో ఒడిసా రాష్ట్రంలో జరిగే 24వ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2026లో పాల్గొంటారు అని గాడిపల్లి ప్రశాంత్ తెలంగాణ పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ తెలిపారు.దివ్యాంగులు క్రీడల్లో రాణిస్తూ , మన రాష్ట్రనీకి , దేశానికీ మంచి పేరు తీసుకురావాలి అని ఫౌండేషన్ ఫౌండర్ ఓ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## కుక్కలను చంపడం చట్టరీత్యా నేరం

### కుక్కల నివారణకు స్టెరిలైజేషనే ఉత్తమ మార్గం పశు వైద్యాధికారి, డాక్టర్ నరేష్

తుంగతుర్తి, జనవరి 29, (ప్రజా జ్యోతి): వీధి కుక్కలను చంపడం చట్టరీత్యా నేరమని వాటి సంఖ్యను తగ్గించడానికి నివారణకు స్టెరిలైజేషన్ ఉత్తమ మార్గమని పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు.గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి,వెంపటి గ్రామాలలో కుక్కల సామూహిక హత్య నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కుక్కలను చంపడం ఐపిసి 428/429 ప్రకారం శిక్షార్హం అని అన్నారు.వీధి కుక్కల సంఖ్యను తగ్గించడానికి స్టెరిలైజేషన్ ( నిస్సంతా నీకరణ ) ఉత్తమమైన మార్గం



కావున గ్రామపంచాయతీలు, ఎన్జీవోలు లేదా దాతల సహకారంతో గ్రామాలలో నిస్సంతానీకరణ చేయాలని ముందుకు వస్తే మా పశువైద్య శాఖ తరుపున చేస్తామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కుక్కలకు పిచ్చి లేవకుండా రేబిస్ టీకాలు వేయించుకోవాలి అని అన్నారు.వీధి కుక్కలలో గజ్జి నివారణకు ఐవర్ మెక్టిన్ అనే టాబ్లెట్ వాడడం వలన నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు పల్లి గ్రామ సర్పంచ్ సోలిపురం అశ్విని కన్నా రెడ్డి, ఉప సర్పంచ్ పసునూరి సాయికుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రఘు, సిబ్బంది తో పాటు ఎల్ ఎస్ ఏ రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కలిగి ఉండాలి

### వ్యవసాయ విస్తరణ అధికారులు ,పల్లెపంగు జోష్ణ, సంతోష్,సాయి శ్రీజన

తుంగతుర్తి, జనవరి 29,(ప్రజా జ్యోతి): యూరియా బుకింగ్ యాప్ పై రైతులు, పెస్టిసైడ్ యజమానులు అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి వ్యవసాయ శాఖ సహాయ విస్తరణాధికారులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ షాపులు యజమానులతో పాటు రైతులకు యూరియా యాప్ బుకింగ్ విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యూరియా సరఫరాలో పారదర్శకత సౌలభ్యం కోసం ఈ యాప్ ఉపయోగపడుతుందని అన్నారు.రైతులు తమ ఫోన్ నంబర్ ఉపయోగించి యూరియాను బుకింగ్ చేసుకోవడంతో పాటు స్టాక్



వివరాలను తెలుసుకోవచ్చని అన్నారు. యూరియా బుక్ చేసిన తర్వాత రైతులు 24 గంటల లోపల తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో వ్యవసాయం విస్తరణ అధికారులు జోష్న, సంతోష్, సాయి సృజన తోపాటు రైతులు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మాలలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

### మూడు కౌన్సిల్,ఒక కోఆప్షన్ స్థానం కేటాయించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత

కోదాడ టౌన్, జనవరి 29 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో మాలలకు మూడు కౌన్సిల్ ఒక కోఆప్షన్ స్థానం కల్పించాలని కోరుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని కోరారు. గురువారం కోదాడ



పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీనుతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందించారు. కోదాడ పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుంచి మాలలకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించలేదని తాము గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో సేవ చేశామని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం తమకు రావాల్సిన వాటాలో అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పక అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీను, లచ్చిమళ్ల రామ్మోహన్ రావు, గాదరి మధు, ప్రవీణ్ కుమార్, నాగరాజు, కొండలు, ఏసు, రాయప్ప, శంకర్ రావు, రమేష్, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

గుండాల, జనవరి 29 (ప్రజా జ్యోతి): గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆరో తరగతి విద్యార్థుల తరగతిని సందర్శించి చదివించారు. ఉదయం లౌడ్ రీడింగ్, క్రమమైన హాజరు, సోషల్ మీడియా దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, హెడ్మాస్టర్ గంధం చంద్రకళ, సీఆర్పీ దేవనబోయిన లింగయ్య పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్

**ఉత్తమ్ - పద్మావతి ద్వయం ఎన్నికల సమరశంఖం.**

**ప్రతి వార్డులోనూ కాంగ్రెస్ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా భారీ ప్లాన్.**

**నాయకులు, కార్యకర్తలతో మంత్రి ఉత్తమ్ వరుస సమీక్షలు**

**కోదాడలో 'ఉత్తమ్' మార్కు రాజకీయం**

**హామీ ఇస్తేనే పోటీ.. లేదంటే దూరం**

**టికెట్ కంటే ముందే చైర్మన్ గ్యారెంటీ**

**కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్**

కోదాడ టౌన్, జనవరి 29 ( ప్రజా జ్యోతి): కోదాడ మున్సిపాలిటీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం 35 వార్డులను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ద్వయం పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. కోదాడ మున్సిపాలిటీని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు 35 వార్డులు కూడా ప్రతిష్టాత్మక అంశంగా మారింది. గత ఎన్నికల్లో ఇక్కడి నుండి భారీ మెజారిటీ సాధించిన ఉత్సాహంతో, ఈసారి క్లీన్ స్వీప్ చేయాలని వార్డు ఇన్చార్జిలను అబ్జర్వర్లను క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు.

**అభివృద్ధి పనులే అస్త్రంగా..సంక్షేమ పథకాలే 'శ్రీరామరక్ష':**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు





ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ మరియు కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**భారీ నిధుల కేటాయింపు:**

కోదాడ పట్టణాభివృద్ధి కోసం దాదాపు రూ. 17 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో ప్రధానంగా అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి పనులు ఉన్నాయి. కోదాడ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన వందల కోట్ల నిధులను ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. ప్రధానంగా కోదాడ పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ కోసం రూ. 8 కోట్లు. నూతన టౌన్ హాల్ నిర్మాణానికి రూ. 6 కోట్లు. కోదాడ నూతన ప్రభుత్వ హాస్పిటల్ కి నిధుల సమీకరణ, పట్టణంలోని ప్రధాన రోడ్ల విస్తరణ మరియు డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు భారీగా నిధులు విడుదల చేశారు. దీనితోపాటు మౌలిక సదుపాయాలు కోదాడను ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు (టీయుఎఫ్ఐడిసి )ద్వారా నిధులు సమీకరించి పట్టణ ఆధునీకరణ ప్రచార అస్త్రాలుగా మారినాయి.

**గెలుపు వ్యూహం – 35 వార్డులే లక్ష్యం..**
**సర్వే ఆధారిత టిక్కెట్లు:**

నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో మంత్రి స్వయంగా వెల్లడించినట్లుగానే, కోదాడలో కూడా సర్వేల్లో ముందున్న అభ్యర్థులకు, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పార్టీ సర్వేల ఆధారంగానే జరుగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.విధేయత, చిత్తశుద్ధి మరియు క్రమశిక్షణ కలిగిన వారికే ప్రాధాన్యత ఉంటుందని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయిస్తామని.ఎటువంటి సిఫార్సులకు తావుండదని స్పష్టం చేసినట్టుగా తెలుస్తుంది.ప్రతి వార్డులో పార్టీ బలోపేతం కోసం స్థానిక నేతలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి, నిరంతరం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఇటీవల జరిగిన సమావేశాల్లో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు.కోదాడ మున్సిపాలిటీ లోని మొత్తం 35 వార్డుల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా, గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి దక్కించుకునేలా పద్మావతి రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్టుగా తెలుస్తుంది. గతంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శిస్తూ, కాంగ్రెస్ హయాంలోనే కోదాడ అభివృద్ధి చెందుతుందని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యంగా యువత మరియు మహిళా ఓటర్లను ఆకర్షించేలా సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేశారు.రాష్ట్ర స్థాయిలో మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పలుకుబడి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఉన్న పట్టును ఉపయోగించి ఈసారి మున్సిపాలిటీపై పట్టు సాధించాలని వారు గట్టి పట్టుదలతో ఉన్నారు.

**హామీ ఇస్తేనే పోటీ.. లేదంటే దూరం:**

కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలు వేడెక్కాయి. మున్సిపల్ ఎన్నికల ముందే చైర్మన్ పదవి విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వకపోతే పోటీకి దూరంగా ఉంటామని పలువురు సీనియర్ నాయకులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి ఎవరనేది అధిష్టానం ఇప్పటి నుండే ప్రకటించాలని సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు.గతంలో పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నేతలు, ఈసారి తమకు చైర్మన్ పీఠం దక్కుతుందనే భరోసా ఇవ్వాలని స్థానిక నాయకత్వాన్ని కోరుతున్నట్లుగా తెలుస్తుంది. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు ఈ అసమ్మతిని సర్దుబాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పదవి హామీ లభించని పక్షంలో కొందరు సీనియర్లు పోటీకి దూరంగా ఉండటం లేదా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకునే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

## అవినీతి దందాలతో నియోజకవర్గాన్ని దోచుకున్న వ్యక్తికి ఉత్తమ్-పద్మావతులపై మాట్లాడే నైతిక హక్కు లేదు : జిల్లేపల్లి వెంకటేశ్వర్లు

మునగాల జనవరి 29 (ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలపై చేసిన నిరాధార, అసత్య




ఆరోపణలను మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ల్యాండ్, సాండ్, లిక్కర్ దందాలతో కోదాడ నియోజకవర్గాన్ని దోచుకున్న వ్యక్తికి అవినీతి, పాలనపై మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. "దొంగే దొంగ అన్న చందంగా బొల్లం మల్లయ్య వ్యాఖ్యలు ఉన్నాయి" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అవినీతి పాలనను ప్రజలు తిరస్కరించి నిజాయితీకి ప్రతీకలైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలను భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. ఉత్తమ్–పద్మావతి పాలనలో ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా స్వేచ్ఛగా తమ పనులు చేసుకుంటున్నారని అన్నారు. కోదాడ–హుజూర్నగర్ నియోజకవర్గాలకు వేల కోట్ల రూపాయల నిధులు మంజూరై రోడ్లు, ఎత్తిపోతల పథకాలు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు, ఆర్టీసీ బస్టాండ్ల అభివృద్ధి జరుగుతుండగా, ఆ అభివృద్ధి కనిపించకుండా అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఇటీవలే బొల్లం మల్లయ్య చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధిని కాజేసిన వ్యవహారం బయటపడిందని గుర్తుచేస్తూ, అవినీతిపై మాట్లాడుతున్న మీరు నిజానికి దొంగే దొంగ అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధి, అవినీతి అంశాలపై బహిరంగ చర్చకు సిద్ధమని, సమయం–స్థలం నిర్ణయించుకుందామని సవాల్ విసిరారు. అసత్య ఆరోపణలు మానుకుని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, మునగాల గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము ఈధారావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాలే సామెలు, మాజీ సర్పంచ్ బీమపంగు శంకర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి

**యాసంగి వరినాట్లు పూర్తవుతున్నా అందని పెట్టుబడి సాయం**

**హామీల అమలులో విఫలమైన ప్రజా ప్రభుత్వం**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శ**

మోత్కూరు జనవరి 29 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో యాసంగి వరినాట్లు దాదాపు పూర్తవుతున్నా ఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతు భరోసా నిధులను ఎలాంటి అంక్షలు లేకుండా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గుండు వెంకటనర్సు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.10 వేలుగా ఉన్న పెట్టుబడి సాయాన్ని రూ.15 వేలుకు పెంచుతామని రైతులకు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ యాసంగి పంట కాలం ముగింపు దశకు



చేరుతున్నా రైతు భరోసా అమలు చేయడంలో ప్రజా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు రైతు భరోసా సాయం కోసం కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారని, వర్షాకాలంలో అధిక వర్షాల కారణంగా వరి, పత్తి వంటి పంటలకు సరైన దిగుబడులు రాక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక అప్పుల పాలై రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ప్రభుత్వం గమనించాలని కోరారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతు భరోసా నిధులను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, వెండి యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు చింతల వీరయ్య

### చింతల వీరయ్య మృతి అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు

### చింతల వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన లారీ అసోసియేషన్ నాయకులు

కోదాడ టౌన్, జనవరి 29 (ప్రజా జ్యోతి): చింతల వీరయ్య మృతి వర్తక వాణిజ్య వ్యాపార రంగాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని పలువురు లారీ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన కాన్వాసింగ్



అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వీరయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచితనానికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే వీరయ్య మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఆయన మృతి రైతులకు, మిల్లర్లకు, లారీ అసోసియేషన్ కు తీరని లోటు అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమరి వెంకటనారాయణ, ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిగా హనుమా నాయక్ నామినేషన్

కోదాడ టౌన్, జనవరి 29 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. పట్టణంలోని బాలాజీ నగర్ 7వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా హనుమా నాయక్ గురువారం నామినేషన్ దాఖలు



చేశారు. ముందుగా తన నివాసం నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అనుచరులతో కలిసి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బాలాజీ నగర్ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా కోరారు.

# వందేమాతరం స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి











- జాతీయ గేయ ప్రాధాన్యతను యువత అవగాహన చేసుకోవాలి
- హైదరాబాద్ సంస్థాన స్వాతంత్ర పోరాటానికి వందేమాతరం స్ఫూర్తి
- వందేమాతరం రాజ్యాంగంపై ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన వీసీ యాదగిరి రావు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 29 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో గురువారం స్వాతంత్ర్య ఉద్యమానికి శంఖారావంగా నిలిచిన "వందేమాతరం" గేయానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా, అరుదైన చారిత్రక చిత్రాలు, భారత రాజ్యాంగ రూపకల్పన ఘట్టాలను కళ్లకు కట్టినట్లుగా పరిచయం చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. విశ్వవిద్యాలయం ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ మూడురోజుల ప్రత్యేక ఛాయాచిత్ర ప్రదర్శనను విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరి రావు గురువారం ఘనంగా ప్రారంభించారు.

**వందేమాతరం జాతీయ ఐక్యతకు ప్రతీక**

ఎగ్జిబిషన్ ప్రారంభానంతరం, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వీసీ యాదగిరి రావు మాట్లాడుతూ, "వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదు... అది భారత స్వాతంత్ర పోరాటానికి ప్రాణం పోసిన త్యాగస్ఫూర్తి, దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం మహాకవి బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం భారతమాత ఔన్నత్యం, ఆధ్యాత్మిక వైభవం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలకుల "విభజించి పాలించు" విధానానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసిన శక్తి వందేమాతరమేనని, కులం--మతం--ప్రాంత భేదాలు మరిచి "దేశమే ప్రథమం" అన్న భావనను ప్రజల్లో నాటిందని తెలిపారు.

**హైదరాబాద్ సంస్థాన స్వాతంత్ర ఉద్యమానికి వందేమాతరం స్ఫూర్తి**

హైదరాబాద్ సంస్థానంలో జరిగిన స్వాతంత్ర పోరాటానికి కూడా వందేమాతరం గేయమే స్ఫూర్తినిచ్చిందని వీసీ గుర్తుచేశారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్యమ మార్గంలోకి తీసుకురావడంలో ఈ గేయం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 1938లో నాటి హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభమైన వందేమాతర ఉద్యమాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించినా, ఉద్యమ జ్వాల ఆరిపోలేదని, ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని కొనియాడారు. ఆ త్యాగాలను నేటి తరానికి పరిచయం చేసేలా ఈ ఎగ్జిబిషన్ రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. వందేమాతరం 150వ ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**దేశభక్తి పెంపొందించడమే లక్ష్యం సీబీసీ**

సీబీసీ సహాయ సంచాలకులు కోటేశ్వర రావు మాట్లాడుతూ, నేటి యువతకు వందేమాతరం గేయం నేపథ్యం, భారత రాజ్యాంగ నిర్మాణ ఘట్టాలు తెలియజేసి, దేశభక్తిని పెంపొందించడమే ఈ ప్రదర్శన లక్ష్యమని వివరించారు.

**విద్య, కెరీర్‌పై దృష్టి సారించాలి ఎన్ఎస్ఎస్**

విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అపర్ణ మాట్లాడుతూ, విద్యార్థినులు, యువతులు విద్యతో పాటు కెరీర్‌పై దృష్టి సారించి విజయాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. జాతీయ స్థాయిలో వందేమాతరం అంశంపై పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి సోహైల్ ఖాన్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. ప్రముఖుల హాజరు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాంబాబు,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆరతి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ స్వామి రావు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్వప్న, డాక్టర్ అలిమ్ ఖాన్,వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జనవరి 29 నుంచి 31 వరకు ఎగ్జిబిషన్**

వందేమాతరం గేయానికి 150 ఏళ్ల చరిత్రను ప్రతిబింబించే అరుదైన చిత్రాలు,భారత రాజ్యాంగ నిర్మాణ విశేషాలతో అలంకరించిన ఈ ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ జనవరి 29 నుంచి 31 వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్



**మెండోరా జనవరి/ 29 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకొస్తోందని అభినందించారు. సమాజంలో అవగాహన పెంపొందించడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు దినసరి జీవితంలో దోహదపడేలా క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమని తహసిల్దార్ అన్నారు. ప్రజల మద్దతుతోనే పత్రిక ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్.ఐ వేణుగోపాల్, బిగ్ టీవీ రిపోర్టర్ శ్రీనివాస్, ఆంధ్రప్రభ రిపోర్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్



**కమ్మర్‌పల్లి జనవరి 29 ప్రజాజ్యోతి** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసిల్దార్ ప్రసాద్, గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా జ్యోతి పత్రిక ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకొస్తోందని అన్నారు. ప్రజల మద్దతుతోనే పత్రిక ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియంత సజావుగా సాగాలి

– నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ






**ఆర్మూర్ ,జనవరి 29 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, బోధన్ మున్సిపల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. నామపత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామపత్రాలు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో పలు లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రీపోలింగ్ కు అవకాశం కల్పిస్తే, సంబంధిత మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. చివరి రోజైన శుక్రవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నందున, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. కాగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు, అన్ని పార్టీల వారు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలని అన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులుగా.నామినేషన్లు దాఖలు చేస్తున్న వారు, నిర్ణీత గడువు లోపు బీ.ఫారం సమర్పించాలని, లేని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ కమిషనర్లు ఉమా మహేశ్వర్, గంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్

కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

- నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు
- జిల్లాలో ఎన్నికల నియమావళి (ఎంసిసి) పకడ్బందీగా అమలు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 29. (ప్రజాజ్యోతి)** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సందర్శించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, బారికేడ్లు మరియు పోలీస్ బందోబస్తును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మంది రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయడం, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు పెట్టడం లేదా మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా కార్యాలయములో ప్రత్యేక బృందం ప్రతి పోస్టును నిశితంగా గమనిస్తుందని తెలియజేశారు. జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఎస్పీ పునరుద్ఘాటించారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రజలు లేదా అభ్యర్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ నామినేషన్ కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్హెచ్ఓ శ్రీహరి, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకం

– పత్రికా రంగంలో 43 సంవత్సరాల అనుభవం

– కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ ఉత్తర్వుల మేరకు నియామకం



**కామారెడ్డి (ఆర్ సి) భిక్కనూరు, జనవరి 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ పత్రికా రంగంతో 43 సంవత్సరాల అనుభవం కలిగిన పెద్ద మల్లారెడ్డి గ్రామ వాస్తవ్యులైన, ఇటిక్యాల ఇంద్రసేనారెడ్డిని,కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల 'మీడియా మ్యానిటరీ కమిటీ' సభ్యునిగా నియమించాడు. 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని, తనలోని ప్రశ్నించే తత్వానికి పదును పెడుతూ, పత్రికా రంగానికి ఎనలేని సేవలను అందించాడు. జిల్లాలో పోటీ చేస్తున్న అభ్యర్థుల, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో చెల్లింపు వార్తల కోసం వివరాలను సేకరించి జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తారు. స్వేచ్ఛగా నిష్పక్షికంగా ఎన్నికలు జరిగేలా చూసి ధ్రువీకరిస్తాడు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడల ఘన ప్రారంభం




**రాజంపేట జనవరి 29 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో గురువారం సీఎం కప్-- మండల స్థాయి క్రీడా పోటీలను ప్రజాప్రతినిధులు, అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ, తహసిల్దార్ జానకి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి, యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల ద్వారా గ్రామీణ యువతకు మంచి వేదిక లభించడమే కాకుండా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పూర్ణచందర్రావు, గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్యదర్శి ఐకేపీ సీసీ




**కమ్మర్‌పల్లి జనవరి 29** క్యాలెండర్ ఆవిష్కరిచిన గ్రామ కార్యదర్శి, ఐకేపీ సీసీ. కమ్మర్ పల్లి మండలం నాగపూర్ కార్యదర్శి కే. సంధ్య, కమ్మర్‌పల్లి సీసీ గంగా లలిత లు గురువారం రోజున తమ కార్యాలయలలో ప్రజా జ్యోతి క్యాలెండరు ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమం లో కారోబార్ రవి, వి ఓ విజయ పాల్గొన్నారు.ం

## సర్పంచ్ ఎన్నికలో ఖర్చు వివరాల అడిట్



**కమ్మర్‌పల్లి జనవరి 29, ప్రజా జ్యోతి.** సర్పంచ్ ఎన్నికలో ఖర్చు వివరాల మీద కమ్మర్ పల్లి మండల ప్రజా పరి షత్తు కార్యాలయం లో గురువారం రోజున అడిట్ నిర్వహీంచారు, మండలం లోని గెలిచిన, ఓడినా వాళ్ళ ఎన్నికల ఖర్చు ల మీద నిర్వహించడం జరిగిందని శివ ప్రసాద్ తెలిపారు. ఈ అడిట్ నిర్వహణ లో ఎంపీవో సదా సీవ్ , సర్పంచ్‌లు ఉన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతాం

– పంచాయతీ భవనానికి భూమి పూజ – సర్పంచ్ జక్కుల శ్రీలత శ్రీనివాస్



**సిద్దిపేట అర్బన్ జనవరి 29 (ప్రజాజ్యోతి):–** బక్రీచెప్యాల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుంచుతామని బక్రీచెప్యాల గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీలతశ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రీచెప్యాల గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి సర్పంచ్ శ్రీలతశ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయితీ భవనాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేసి వీలైనంత తొందరగా అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో గ్రామంలో మొట్టమొదటి సారిగా నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన పనులు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామన్నారు. గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, పంచాయితీ కార్యదర్శి శ్రీవాణి, పీఆర్ ఏఈ సౌమ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు రైతులంటే ప్రేమ లేదు





**చిన్నకోదూరు, జనవరి29,(ప్రజా జ్యోతి):–** రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. గురువారం నాడు కిష్టాపూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారక్క జాతరలో పాల్గొన్నారు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ అంటూ రైతుబంధు వస్తుండేదని నేడు జనవరి అయిపోయి ఫిబ్రవరి వస్తున్నా ఇంకా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. ఎన్నికల ముందు ఎన్ని హామీలిచ్చి ఊరించారని కానీ ప్రజలకు మంచి చెడు అంటే ఏందో అర్థమైందన్నారు. కేసీఆర్ అంటే నమ్మకం,భరోసా అని అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఇబ్బంది కావొద్దని ప్రతి గ్రామానికి లారీలల్లో యూరియాను అందించటం జరిగిందన్నారు. ఇప్పుడు పొద్దంతా లైన్ల లో నిలబడ్డ ఒక్క యూరియా బస్తా దొరకటం లేదన్నారు. కిష్టాపూర్ గ్రామంలో పంచాయతీ,మహిళా,కులసంఘ భవనాలతో ఎన్నో అభివృద్ధి పనులను చేసుకున్నామన్నారు. సమ్మక్క సారలమ్మ దయతో ప్రజలందరూ బాగుండాలని మళ్ళీ మనకు మంచి రోజులు రావాలని ఆకాంక్షించారు.

## కల్వకుంట్ల కవిత సీఎం అవడం ఖాయం




**సిద్దిపేట, జనవరి 29, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల కవిత అవడం ఖాయమని తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు సిద్ధరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై తెలంగాణ జాగృతి అన్ని మున్సిపాలిటీల్లో పోటీ చేస్తుందని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమించిన వారికే తెలంగాణ జాగృతిలో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. సిద్దిపేటలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పునాదులు పెకలించడం ఖాయమన్నారు. మరికొద్ది రోజుల్లోనే సిద్దిపేట నుంచే కల్వకుంట్ల కవిత ఎన్నికల సమర శంఖం పూరిస్తారని తెలిపారు. సిద్దిపేట ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు కవితకు ఉందని, రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ జాగృతి అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు వర్కోలు శ్రీనివాస్, ఏ. బాలయ్య, కొనయాపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం సమాజ హితం

– గ్రామ కోకిల పుస్తకావిష్కరణ చేసిన జబర్దస్త్ నటుడు



**సిద్దిపేట అర్బన్, జనవరి29 (ప్రజాజ్యోతి):–** సాహిత్యం సమాజ హితమని, బాల రచయితల కలం నుండి జాలువారిన ప్రతి రచన లోకహితమని సినినటుడు రచయిత, జబర్దస్త్ లక్ష్మికిరణ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాసిన కథల సంకలనం గ్రామ కోకిల పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్మషం లేని బాలల లోకం నిత్యం పూలవనం అవుతుందన్నారు. చిన్నప్పుడే కథలు రాస్తున్న చిన్నారుల భవిష్యత్ బంగారుమయం అవుతుందన్నారు. విద్యార్థుల శ్రేయస్సుకు బాలసాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కథ శిల్పి అయిత చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సర్పంచ్ జక్కుల శ్రీలత శ్రీనివాస్, వరుకోలు లక్ష్మయ్య, రాజేశం, సింగీతం నరసింహారావు, రామశర్మ, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, కనకయ్య, రాజయ్య, పూర్ణచందర్ రావు, శ్రీశైలం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏఈ హామీ

– సమస్యల సాదనే లక్ష్యం – సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజినీ)



**కొల్చారం (ప్రజాజ్యోతి)** మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్అ( గజినీ) అధ్యక్షతన ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వార్డులో ఏఈ మహమ్మద్ అలీతో కలిసి తిరిగి విద్యుత్ సమస్యలను వార్డు సభ్యులను అడిగి తెలుసుకోన్నారు. గ్రామంలో కొత్తగా సింగిల్ ఫేస్ 15 కేవీ ట్రాన్స్ఫర్ లు విద్యుత్ తీగల బిగింపు, నూతన కరెంటు పోల్స్ లో వోల్టేజ్ గురించి అధికారులకు వివరించినట్టు సర్పంచ్ పేర్కొన్నారు. రానున్న వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూస్తామని అధికారులు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఏఈ మహమ్మద్, లైన్ ఇస్పెక్టర్, లైన్మెన్ రాధాకృష్ణ, సురేష్,సిబ్బంది నజీర్, పంచాయతీ సెక్రటరీ పణింద్ర కృష్ణా, ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డు సభ్యులు సదాల నర్సిములు, రామాంజనేయులు, కదూరి సుశీలా మానేపల్లి సావిత్రి, మరియు గ్రామ ప్రజలు కొంగోటి వీరేశంబి, రామమ్మ , షేకులు, నేరల్ల శేకులు, దాది రమేష్, బాగాయల పోచయ్య, కిష్టయ్య, కొరంపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి వంగ ఆర్థిక సహాయం











**చిన్నకోదూరు, జనవరి29,(ప్రజా జ్యోతి):–** మండల కేంద్రంలో నిర్మిస్తున్న. అయ్యప్ప ఆలయ అభివృద్ధి పనుల కొరకు ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారు నిర్మిస్తున్న ఆలయ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందుందు ఆలయ అభివృద్ధి పనుల కొరకు ఎలాంటి సహాయమైన చేస్తామన్నారు. కార్యకమంలో గురు స్వాములు బాబు,రాజు,రాజేందర్,రఘు, రాకేష్,అమర్ లతో పాటు వీఆర్ఆర్ టీమ్ కుండె తిరుపతి,బట్టు వంశీ, టింకు తదితరులు ఉన్నారు.

## మట్టిలో మాణిక్యాలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులు

– ములుగు సర్పంచ్ కనకయ్య

**ములుగు, జనవరి 29 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలని,వారి ప్రతిభను గుర్తించాలంటే ప్రతి ఏటా ఇలాంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహించాలని స్థానిక ములుగు సర్పంచ్ తీగుళ్ల కనకయ్య తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం క్రీడా పోటీలను ఎంపీడీవో, విద్యాధికారి, ఎస్సై సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ పోటీలలో భాగంగా కబడ్డీ,కోకో, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తుండగా మొదటి రోజు కబడ్డీ పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో మండలం నుండి 15 టీములు పాల్గొనగా బాలుర విభాగంలో మొదటి స్థానంలో క్షీరసాగర్,రెండవ స్థానం కొట్యాల దక్కించుకుంది. కాగా బాలికలు విభాగంలో మొదటి స్థానాన్ని లక్ష్మక్క పల్లి,రెండవ స్థానాన్ని ములుగు కైవసం చేసుకున్నది.రేపు జరిగే వాలీబాల్ పోటీలలో మండలం నుండి 16 టీములు పాల్గొంటాయని, చివరి రోజు శనివారం కోకో పోటీలు జరగనుండగా 12 టీములు పాల్గొంటాయని, చివరి రోజు విజేతలకు బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేమమే నా భాధ్యత

– సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు – వైద్య శిబిరం విజయవంతం








**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 29:** ప్రజలందరు బాగుంటేనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు స్పష్టం చేశారు. గురువారం సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో తుక్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి అత్యధిక సంఖ్యలో గ్రామ ప్రజలు విచ్చేసి సద్వినియోగం చేసుకోవడం శుభ సూచకమని సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు పేర్కొన్నారు .మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు సోనో ప్రకాష్ జనరల్ మెడిసిన్, తుషిత, మేనేజర్ మహ్మద్ లు వైద్య సిబ్బంది బిపి, షుగర్ టెస్టులను చేసి ఉచితంగా మందులను పంపిణి చేశారు.మెరుగైన చికిత్స అవసరం ఉన్న వారికి మల్లారెడ్డి హాస్పిటల్ వారు బస్సును ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ ఆరె రవీందర్, వార్డు సభ్యులు సుధాకర్, మమతా శ్రీనివాస్, చంద్రకల రాజప్ప, నవీన్, గంగయ్య,అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లయ్య, గ్రామస్తులు మల్లప్ప, ప్రభాకర్, రామయ్య,లింగప్ప,డీలర్ శివ శంకర్, రామకిష్టి,శ్రీశైలం,శివాజీ, ఆయలి శేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 29 వ వార్డు కాంగ్రెస్

## అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొద్దుల కృష్ణ







**మెదక్ టౌన్ (ప్రజా జ్యోతి) జనవరి 29:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ పట్టణం లోని 29వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బొద్దుల కృష్ణ సోమవారం తన అనుచర ఘనంతో భారీ ర్యాలీగా తరలి వచ్చి నామినేషన్‌ను వేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలుపగా మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అనంతరం అభ్యర్థి బొద్దుల కృష్ణ మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అయన వెంట మాజీ కౌన్సిలర్ బట్టి సులోచన, యువకులు తదితరులు ఉన్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**చిన్నకోదూరు, జనవరి27, (ప్రజా జ్యోతి):** –సమ్మక్క సారలమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి కోరారు.కిష్టాపూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరకు హాజరైన వంగ రాజేశ్వర్ రెడ్డికి యువత ఘనంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా జాతర నిర్వహిస్తున్న నిర్వహకులను వంగ అభినందించారు.

## గుంతలు పడ్డ రోడ్డును తాత్కాలిక మరమ్మత్తులు



**జహీరాబాద్, జనవరి 29(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ కేంద్రమైన న్యాల్కల్ మండలంలో చీకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారులను గురువారం పంచా సెక్రెటరీ మల్లికార్జున్ గ్రామ సర్పంచ్ తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. వర్షాకాలం కారణంగా పాడైపోయిన రోడ్లను పూడ్చి, ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సింగూర్ బ్యాక్ వాటర్ వల్ల గ్రామ సమీపన బ్రిడ్జ్ వద్ద నీరు చేరడంతో రాకపోకలకు కష్టాలు ఉన్నాయని, భవిష్యత్తులో కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ద్వారా శాశ్వత పరిష్కారం సాధించాలని ప్రజలు కోరుతున్నారని గ్రామ సర్పంచ్ రమేష్ తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, డాకుర్ రమేష్. గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ కఠిన నిబంధనలు

– అనుమతి లేకుండా ర్యాలీలు, డీజే సౌండ్స్ నిషేధం

– తూప్రాన్ సీఐ రంగ కృష్ణ




**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 29** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో తుప్రాన్ మున్సిపల్ పరిధిలో చేపట్టే ర్యాలీలు, ఊరేగింపులు, డీజే సౌండ్ల వినియోగంపై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా కఠిన నియంత్రణలు అమల్లోకి వచ్చాయని తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్నందున, సంబంధిత అధికారుల ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు గానీ, డీజే సౌండ్లతో ఊరేగింపులు గానీ నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అందువల్ల రాజకీయ పార్టీలు, నాయకులు, కార్యకర్తలు, అలాగే ప్రజలు ఎవరికైనా ర్యాలీలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలన్నా తప్పనిసరిగా ముందుగానే మున్సిపల్ కార్యాలయం మరియు సంబంధిత పోలీస్ శాఖను సంప్రదించి అవసరమైన అనుమతులు పొందవలసిందిగా సూచించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించి అధికారులకు సహకరించాల్సిన అవసరం ఉందని సీఐ రంగ కృష్ణ పిలుపునిచ్చారు.

21

వికారాబాద్ మున్సిపల్ ఎన్నికలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

– కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

– జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 29( ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో జరుగనున్న ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆమె ప్రజలకు సూచించారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయం, పంపిణీకి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదని, మైక్ సెట్లు వంటి శబ్ద కాలుష్య పరికరాల వినియోగం నిషేధమని తెలిపారు. రూ.50 వేలకుపైగా నగదు తరలింపుకు సరైన ఆధారాలు తప్పనిసరి అని, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే లేదా ద్వేషపూరిత సందేశాలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, నేర చరిత్ర ఉన్న వ్యక్తులు, రౌడీషీటర్లను ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

## కిషన్ ప్రసాద్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి







**బషీరాబాద్ జనవరి 29 ప్రజాజ్యోతి :** మాజీ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తండ్రి కిసాన్ ప్రసాద్ స్వర్గస్తులైన విషయం తెలిసిన గురువారం బషీరాబాద్ మండల కేంద్రంలోని స్టేషన్ వెనుకల వారి నివాసానికి వెళ్లి కిసన్ ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, రోహిత్ మహారాజ్ కర్ణం పురుషోత్తం ధారసింగ్ అజయ్ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యాన్ని చెప్పడం జరిగింది, బషీరాబాద్ మండలం మైల్వర్ గ్రామానికి చెందిన మడపాతి చంద్రశేఖర్ తల్లి మహదేవమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మహాదేవమ్మ పార్థివ దేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పలువురు రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో నరేన్ ఎలీట్ అపోలో ఫ్రీ మెడికల్ క్యాంప్ విజయవంతం





**శేరిలింగంపల్లి,జనవరి 29 (ప్రజాజ్యోతి) :** నరేన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అపోలో ఫ్రీ మెడికల్ క్యాంప్ బుధవారం (జనవరి 28) విజయవంతంగా ముగిసింది. నరేన్ ఎలిట్ వేదికగా అయ్యప్ప సొసైటీలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో అపోలో హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని పేదలు,అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించారు.క్యాంప్‌లో సాధారణ వైద్య పరీక్షలు, వైద్యుల కన్సల్టేషన్‌లు, ఉచిత మందుల పంపిణీ చేపట్టారు.అలాగే క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నరేన్ ట్రస్ట్ చైర్మన్ చాగన్‌లా నరేంద్రనాథ్ క్యాంప్‌ను సందర్శించి, సేవలందించిన వైద్యులు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ క్యాంప్‌లో అపోలో వైద్యుడు డాక్టర్ కవేటి అఖిల్ కుమార్,పారామెడిక్ కింథల శ్యామ్,కమ్యూనిటీ ఎగ్జిక్యూటివ్ మౌనిక, ట్రాన్స్‌పోర్ట్ కోఆర్డినేటర్ ఎండి.ఖ్వాజా సేవలందించారు.

# నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**కొడంగల్ జనవరి 30 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. 1 నుండి 12 వార్డులు 4 కౌంటర్లు, 8 మంది ఆర్ ఓ లు నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు దాఖ లు చేసే విషయం లో అభ్యర్థు లకు అవసరమైన సహకారం అందించాలని, ఏమైనా సందేహాలు ఉంటే సొంత నిర్ణయం తీసుకోకుండాపై అధికారులను సంప్రదించాలని సిబంది కి సూచించారు. నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్‌తో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సెన్సేటివ్ లొకేషన్‌లు గుర్తించి పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్





- ఎన్నికల నిర్వహణపై ప్రతీక నిఘా పెట్టాం
- పోటీ చేసే అభ్యర్థుల కోసం సహాయం కోసం హెల్ప్ డెస్క్
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలోని నామినేషన్ల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండవ రోజు నామినేషన్లు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఆర్‌ఓలు, పిఓలు ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక కార్యచరణతో సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించెందుకు ఎన్నికల నియమ వాలిని పక్కాగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గురువారం రోజు తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా అభ్యర్థులకు తెలియజేయాలని ఆదేశించారు. ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. 1 నుండి 36 వార్డులకు గాను 12 కౌంటర్లు ఏర్పాటు చేయగా ప్రత్యేకంగా 12 మంది ఆర్ ఓ లు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు దాఖ లు చేసే విషయంలో అభ్యర్థు లకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశాలు జారిచేశారు, ఏమైనా సందేహాలు ఉంటే సొంత నిర్ణయం తీసుకోకుండా పై అధికారులను సంప్రదించాలని సిబందికి సూచించారు.నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ తో పాటు, పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలో మొత్తం 100 వార్డులకు సంబందించి 261 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా 54 సమస్యాత్మకమైన ప్రాంతాలుగా గుర్తించి అక్కడ పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా ఉండేందుకు గాను ఆర్ ఓ లు,పిఓ లు మరో 20శాతం అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, సి ఐ సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# 13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీ నామినేషన్

- మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తో కలిసి నామినేషన్ నామినేషన్ పత్రాలు దాఖలు
- 13వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యం: సమీనా మీర్ తాహేర్ అలీ




**పరిగి, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సమీనా మీర్ తాహేర్ అలీ నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తో కలిసి నామినేషన్ కేంద్రంలో ఆయన అధికారికంగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ అనంతరం సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ, 13వ వార్డు ప్రజల అండదండలతో, వారి ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా, సేవే లక్ష్యంగా గతంలో పని చేశానని, అదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని ధీమా వ్యక్తం చేశారు. కాలనీలో గతంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు వంటి అనేక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నానని చెప్పారు. కాలనీవాసులు ఏ సమస్యతో తనను సంప్రదించినా, ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగే వరకు పోరాడానని అన్నారు. 13వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా తాగునీటి సరఫరా మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడకుండా, ప్రజల గొంతుకగా నిలుస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని, ప్రజల సేవకు ఎల్లప్పుడూ 13వ వార్డు ప్రజల మధ్యనే ఉంటానని మీర్ తాహేర్ అలీ తెలిపారు.

# దిగుబడితోపాటు లాభసాటి పంటలు సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలి

జిల్లా ఆధనపు కలెక్టర్ రాజేశ్వరి




**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 29( ప్రజా జ్యోతి):** అధిక దిగుబడితో పాటు లాభసాటి పంటలను సాగు చేసే విధంగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అధిక సాంద్రత పంటల సాగు, నానో యూరియా, డిఎపి వాడకం తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనల ప్రకారం పంటలు సాగు చేయాలని, సన్న రకం వరి సాగుకు ప్రోత్సహించాలని తెలిపారు. సన్న రకం వరి పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తోందని రైతులకు తెలియజేయాలన్నారు. ఏ పంటలు సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయో రైతులకు స్పష్టంగా వివరించాలని సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన పంట రకాల సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. నాణ్యతలేని విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా ముందస్తు అవగాహన అవసరమని, సమయానుకూలంగా నాట్లు వేయాలని రైతులకు సూచించాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, రాజా మధు శేఖర్, ఏడిఏలు సందీప్, శంకర్ రాథోడ్, లక్ష్మీ కుమారి, వెంకటేశం, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ దాడులు

నాలుగు ట్రాక్టర్లు సీజ్



**బషీరాబాద్, జనవరి 29(ప్రజా జ్యోతి) :** జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతట్టి గ్రామంలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని సీజ్ చేశారు. సంబంధిత డ్రైవర్లు, ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## శ్రీ గాలి పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దేవేందర్ నగర్‌లో గల (గాలి పోచమ్మ బస్తి)గల శ్రీ గాలి పోచమ్మ ఆలయ జాతర సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గాలి పోచమ్మ తల్లి ఆశీస్సులు దీవెనలు, కృపా కటాక్షాలు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు, అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు డాన్ శీను, నరసింహ, కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీను, ప్రసాద్, జహంగీర్, తోసిప్, రజాక్ ఇతర డివిజన్ నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలు డివిజన్ తాగునీటి సమస్యపై హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీ అశోక్ రెడ్డికి కాంగ్రెస్ నేతల వినతిపత్రం




**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లో నెలకొన్న తాగునీటి హెచ్ఎం డబల్యూ ఎస్ఎస్బి సమస్యపై ఎండీ గౌరవనీయులు అశోక్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచు కుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ లైన్ పనులు మరియు ఔట్లెట్‌లకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై ఎండీ సానుకూలంగా స్పందిస్తూ, రానున్న రోజుల్లో సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పద్మారావు, మనోజ్ రెడ్డి,శరత్ చెంద్ర,దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గడ్డపోతారం మున్సిపాలిటీ



**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి) :** గడ్డపోతారం మునిసిపల్ పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో తెల్లవారుజాముున 3:00 గంటల సమయంలో రెవెన్యూ ఫారెస్ట్ ఆఫీసర్స్ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసుల బలగాలతో కలిసి నిరుపేదల ఇళ్లను కూల్చరని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారంతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు జిన్నారం ఎక్స్ జెడ్పీటీసీ శ్రీ కొలన్ బాల్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ ఫారెస్ట్ ఆఫీసర్స్ తో మాట్లాడి వెంటనే కూల్చాడాలని ఆపి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పనిచెయ్యాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గద్దె నర్సింహా ,ఆకుల నవీన్ ,ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ బ్యూరో, జనవరి 29 ( ప్రజాజ్యోతి) రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రానున్న వేసవిలో గ్రామాలలో తాగునీటి సమస్యలు



రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల్లో భాగంగా ఫిబ్రవరి 1నుండి 20 వరకు ప్రతి గ్రామం లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించార. గ్రామాలలో ఏదైనా తాగునీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1916 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, వివిధ మండలాల నుండి ఆర్. డబ్ల్యూ. ఎస్ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కటకం లోకేష్..

కరీంనగర్ టౌన్, జనవరి 29 (ప్రజాజ్యోతి) కరీంనగర్ నగరపాలక సంస్థ 25వ డివిజన్ (సుభాష్ నగర్) బిజెపి తరపున కటకం లోకేష్ గురువారం రోజున నామినేషన్




దాఖలు చేశారు.. కరీంనగర్ నగరపాలక సంస్థ 25 డివిజన్ ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున బరిలో నిలుస్తున్నట్లు కటకం లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు బంగారు పతకాలు

కరీంనగర్ బ్యూరో, జనవరి 29 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో అత్యధిక బంగారు పతకాలు సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధిస్తే అనేక ఉపాధి




అవకాశాలు లభిస్తాయని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని తెలిపారు. ఒలంపియాడ్‌లో వి. వేదవిహార్ (4వ తరగతి), కె. సుకృత (5వ తరగతి), బి. తన్మయి (7వ తరగతి), టీ. అమితా విక్రం (9వ తరగతి) తదితరులు బంగారు పతకాలు సాధించారని చెప్పారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు "సంగీతం" పుట్టినరోజు వేడుకలు

ఎల్లారెడ్డిపేట జనవరి 29( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ వద్ద గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సేవ చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీత శ్రీనివాస్ 60వ పుట్టినరోజు సందర్భంగా గొల్లపల్లి బస్టాండ్లో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మరి



శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి ,మైనార్టీ సెల్ అధ్యక్షు ఎస్ కే సాహెబ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ,గుర్రపు రాములు ,గోగుర్ శ్రీనివాస్ రెడ్డి, కండక్టర్ లక్ష్మణ్ ,బాబయ్య, ముక్క శంకర్ ,నారాయణరెడ్డి సత్తిరెడ్డి దాసరి శ్రీనివాస్,పాల్గొన్నారు .

## వి బి జి రామ్ చట్టంపై కాంగ్రెస్ దుష్ప్రచారం

మానకొండూర్, జనవరి 29( ప్రజాజ్యోతి) మానకొండూరు మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ




జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన 'వికసిత భారత్ గ్యారెంటీ – వి బి జి రామ్ జీ 2025' చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడం దారుణమన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడం, పని దినాలు పెంచడం, కూలీల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కేవలం చట్టంలో 'రామ్' అనే పేరు ఉన్నందుకే కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని విమర్శించారు. కూలీలకు ఏటా 125 రోజుల పని గ్యారెంటీ, 15 రోజుల్లో వేతనాల జమ, ఉపాధి హామీ బడ్జెట్‌ను రూ.1.50 లక్షల కోట్లకు పెంచడం వంటి అంశాలను వివరించారు. తెలంగాణకు అదనంగా రూ.346 కోట్ల నిధులు కేటాయించారని చెప్పారు. వి బి జి రామ్ చట్టంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు గ్రామగ్రామాన తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందిరాజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల, వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, వి బి జి రామ్ జి జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,మియపురం లక్ష్మణచారి, సోన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, బొగ్గుల రమేష్,వార్డు సభ్యులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, పోచంపల్లి శ్రీనివాస్,మీసా రమణయ్య,కొండ్ర వరప్రసాద్,మాదాసు కుమార్, మీసా రాజేష్,రమేష్ పాల్గొన్నారు.

## ఓటు విలువను 'నోటు'తో తూచొద్దు

- కోటర్లకు, ప్రలోభాలకు లొంగితే ఐదేళ్ల బానిసత్వమే
- అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జనవరి 29: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును మద్యానికి, మాంసానికి, డబ్బుకు తాకట్టు పెట్టవద్దని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్వల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కు కేవలం కాగితం ముక్క కాదని, అది మన భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. "ఒక కోటరు మందు, ఒక్క పూట మాంసం కోసం ఐదేళ్ల అభివృద్ధిని కుదువ పెట్టొద్దు. డబ్బు పంపిణీ చేసే నాయకులకు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ఓటరుపైనే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రలోభాలకు లోబడి ఓటు వేసే వారు తెలియకుండానే బానిసత్వంలోకి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రలోభపెట్టే



వారు నాయకులే కాదు.. ఓటర్లను కొనుగోలు చేయాలని చూసే అభ్యర్థులు నిజమైన ప్రజాప్రతినిధులు కాలేరని, అట్టి వారు పశువులతో సమానమని ధ్వజమెత్తారు. "నిజాయితీగా గెలిచే నాయకుడే వార్డుల సమస్యలను పరిష్కరిస్తారు. గెలిచిన తర్వాత వడ్డీతో సహా వసూలు చేసే వారిని నమ్మితే మున్సిపాలిటీలు అభివృద్ధికి నోచుకోవు" అని వివరించారు. చుట్టమనో, పక్కమనో చూడకుండా, ప్రజా సేవపై అవగాహన ఉన్న నిబద్ధత గల నాయకులనే ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. గౌరవాన్ని తాకట్టు పెట్టకండి ఓటర్లు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని, నాయకులు ఇచ్చే డబ్బులకు లొంగి కుటుంబ గౌరవాన్ని తాకట్టు పెట్టవద్దని కోరారు. అభ్యర్థులు కూడా నైతికతతో కూడిన రాజకీయాలు చేయాలని, మద్యం, డబ్బులు పంచకుండా గెలవాలని హితవు పలికారు. సామాజిక మార్పు కోసం ప్రతి ఓటరు విజ్ఞతతో ఆలోచించి అడుగు వేయాలని డాక్టర్ నగేష్ కోరారు.

## 20వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా కుమ్మరి శంకర్ నామినేషన్ దాఖలు

వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి). వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 20వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుమ్మరి శంకర్ గురువారం అధికారికంగా తన నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వార్డులో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.పెద్ద సంఖ్యలో తరలివచ్చిన స్థానిక ప్రజలు ఆయనకు నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం తెలిపారు.అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న కుమ్మరి శంకర్ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.మంచితనానికి మారు పేరుగా నిలిచే శంకర్ సౌమ్యుడిగా పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు.ప్రశ్నించే గొంతుకగా ఆయనకు ప్రజల్లో విశేషమైన ఆదరణ,అభిమానం ఉంది.ముఖ్యంగా యువతరం మొత్తం ఆయన నాయకత్వం కోరుకోవడంతో 20వ వార్డు ఈ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.వార్డులో తాగునీరు,రహదారులు,పారిశుద్ధ్యం,విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ముఖ్య అజెండా అని ఆయన స్పష్టం చేస్తున్నారు.నామినేషన్ అనంతరం ప్రారంభమైన




ప్రచారంలో ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.గతంలో ఆయన చేసిన సేవలు,ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే నాయకుడు కావడం,మంచి వ్యక్తిత్వం,ఆపదలో కొండంత అండగా నిలిచే నైజం వంటివి ఆయన గెలుపుకు కలిసి వస్తున్నాయి.వార్డులో అన్ని వర్గాల ప్రజలు ఆయనకు మద్దతు ప్రకటిస్తూ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే కుమ్మరి శంకర్‌కు విజయావకాశాలు అధికంగా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ప్రజల ఆశీస్సులతో 20వ వార్డు అభివృద్ధికి కొత్త దిశ చూపుతానన్న నమ్మకంతో ఆయన ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్నారు...

## జేఎన్‌టీయూ మంథనిలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రామగిరి, జనవరి 29 (ప్రజాజ్యోతి) : జేఎన్‌టీయూ మంథని కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,




జాతీయ సేవా పథకం (NSS) సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాల కోసం రక్త నిల్వలు అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, సమాజ హితానికి ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. యువతలో సేవాభావాన్ని పెంపొందించడంలో ఇటువంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బందిని కళాశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమ నిర్వహణలో కళాశాల NSS సమన్వయకర్తలు కదాసి సదానందం, ఇందారం మహేంద్ర, గూడ శ్రీధర్, పట్టం కావ్య, ఇందారం అరుణ్, సుమతి, పి. తిరుపతి, పి.డి. కృష్ణారెడ్డి తో పాటు విద్యార్థి వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో తోడ్పడిందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో

తంగళ్ళపల్లి జనవరి 29 (ప్రజాజ్యోతి) తంగళ్ళపల్లి మండలంలోని శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ లో యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో



సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత ఆలయంలో పూజలు నిర్వహించి వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసరి బాలరాజు,గంగాధర మహిపాల్,ఇందిరమ్మ కాలనీ మాజీ సర్పంచ్ బైరి రమేష్,మహేష్,యూత్ నాయకులు లింగారి అజయ్,అనూష్,చరణ్,షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, జిల్లా అధ్యక్షుడుకు, పితృ వియోగం.

వేములవాడ,జనవరి, 29:(ప్రజాజ్యోతి ). రాజన్న సిరిసిల్ల జిల్లా,వర్కింగ్ జర్నలిస్ట్, ఫెడరేషన్, అధ్యక్షులు, పెరుక. రవి, తండ్రి, గత కొద్ది కాలము గా అనారోగ్యంతో, బాధపడుచున్నారు. గురువారం రోజు మధ్యాహం, వేములవాడ పట్టణం, శ్రీనగర్ కాలనీ లో తన స్వగృహం లో మృతి చెందారు. పుర ప్రముఖులు, బంధువులు, ప్రగాఢ,నివాళులు,అర్పించారు .




## అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో నేటి నుండి టైప్ రైటింగ్ పరీక్షలు...



సిరిసిల్ల టౌన్ జనవరి 29 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు రాష్ట్ర టెక్నికల్ బోర్డు ద్వారా నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు శుక్రవారం, శనివారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారి పర్యవేక్షణలో జరుగుతాయని ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ గురువారం తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్ గ్రేడ్ లు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బ్యాచ్ ల వారీగా రెండు రోజులు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, స్కేల్, పెన్ను, ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకుని పరీక్ష కేంద్రానికి తమ బ్యాచ్ సమయం కన్నా గంట ముందు హాజరుకావాలని ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ లో చేరిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లపు లక్ష్మణ్.

వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి). వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రాజకీయ మార్పులుచోటుచేసుకుంటున్నాయి. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్,పల్లపు.లక్ష్మణ్,గురువారంభారతీయజనతాపార్టీలోచేరారు.పట్టణఅధ్యక్షులు,రాపల్లి.శ్రీధర్,ఆధ్వర్యంలోజరిగినఈకార్యక్రమంలోపార్టీ, బీజేపీజిల్లా,అధ్యక్షుడు,రెడ్డబోయిన.గోపి,ఆయనకు,కండువా కప్పి



ఆహ్వానించారు....
లక్ష్మణ్‌తో పాటు 6వ వార్డుకు చెందిన వానిక సంపత్, మెరుగు. లక్ష్మణ్, గోల్లాం. గంగరాజు, చిలివేరి బాబు, జడల.నరసయ్య తదితరులుభాజపాతీర్థంపుచ్చుకున్నారు....
సందర్భంగానాయకులుమాట్లాడుతూ,పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యలపరిష్కారమేలక్ష్యంగాముందుకుసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడుప్రతాప.రామకృష్ణ,జిల్లా ప్రధానకార్యదర్శి, సిరికొండ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు.బండ.మల్లేశం,జిల్లాఎన్నికల,ఇన్‌చార్జి,లిoగంపల్లి.శంకర్, బీజేపీ సీనియర్ నాయకులు,పల్లపు.అన్నపూర్ణ,కడారి. తిరుపతి, తదితరులు పాల్గొన్నారు....

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

శంకరపట్నం, జనవరి 29 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ



సందర్భంగా తెలంగాణ రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వామిని దర్శించుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతులు, టాయిలెట్లు సహా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డి, ఈవో సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భజన మండలి

చొప్పదండి, జనవరి 29 (ప్రజాజ్యోతి): కరీంనగర్ శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాల కమిటి ఆహ్వానం మేరకు చొప్పదండి పట్టణ హనుమాన్, సాయి భజనమండలి , సేవా సమితి బృందం చే హరినామ సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమం అనంతరం ఆహ్వాన కమిటి వారు భజనమండలి ప్రధాన సభ్యులు పిట్టల రఘు,దండె లింగన్న, లావణ్య, దూస రాము, లావణ్య దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దండె కొంరయ్య, మంచికట్ల మల్లేశం, సీపెల్లి రాజు,బత్తుల రవి, దూస లక్ష్మినర్సయ్య, కొక్కుల వెంకన్న, మహిళా సేవా సమితి సభ్యులుదూస శారధ, బ్రహ్మణపెల్లి లత,దండె జమున, గుర్రం అరుణ, దండె రమ, కొక్కుల వాణి, సిరిపురం భారతి,వెంగళ భారతి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్,14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి, తూము. మధు నామినేషన్.

వేములవాడ, జనవరి, 29:(ప్రజాజ్యోతి). వేములవాడపట్టణంలో,మున్సిపల్ఎన్నికలవేడిరోజురోజుకుపెరుగుతోంది.. ఈసారిత్రిముఖపోరు,నేపథ్యంలో అభ్యర్థులమధ్యతీవ్రపోటీవాతావరణంనెలకొంది.ఇప్పటికేపలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, రెండో రోజు తాజాగాకాంగ్రెస్పార్టీతరపున,అభ్యర్థి,తూము.మధు,నామినేషన్,దాఖలుచేశారు....



వేములవాడ పట్టణంలోని 14వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ, అభ్యర్థిగా తూము.మధు,భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలోపార్టీశ్రేణులు,మహిళలు పాల్గొనికార్యక్రమాన్ని,ఉత్సాహంగా నిర్వహించారు... ఈ సందర్భంగా తూము.మధు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేప దుతున్న,అభివృద్ధికార్యక్రమాలు,అలాగేవేములవాడఎమ్మెల్యే,ఆది.శ్రీనివాస్,చేస్తునఅభివృద్ధినిప్రజలందరూ,గమనిస్తున్నారని, పేర్కొన్నారు,ఈసారితననుభారీమెజారిటీతోగెలిపించాలనివార్డుప్రజలనుఆయనకోరారు...

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

సత్తుపల్లి జనవరి29(ప్రజా జ్యోతి)

లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని రింగ్ సెంటర్ లో గురువారం చోటు చేసుకుంది.



స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పొదిలి నారాయణ (60) తన ద్విచక్ర వాహనంపై బట్టలు, ఇతరత్రా సామాన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే క్రమంలో రింగ్ సెంటర్లో లారీ ఢీకొనటంతో వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందినాడు. మృతుడికి భార్య లక్ష్మి కుమారుడు,కుమార్తె ఉన్నారు. అతని మృతి వార్త తెలుసుకొని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక కలెక్టరేట్ మొదటి అంతస్తు,ఎఫ్–3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు.



పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు,సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ.గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె.ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :

ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వెంకటగిరిలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్





ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్త్ పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించరు.

## ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీము లబ్ధిదారుల ఇంటర్వ్యూలు

కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలానికి సంబంధించి ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్‌లో భాగంగా ఉమెన్ కోటా కింద ₹50,000 యూనిట్‌కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గురువారం సింగరేణి మండల కేంద్రములో గల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమం



సిడిపిఓ ఎన్. దయమని, ఎంపీడీవో పి. శ్రీనివాసరావు , ఏటీఎం పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న లబిదారుల డాక్యుమెంట్లు, వారి ఆర్థిక–సామాజిక స్థితిగతులను పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన ముగ్గురు లబ్ధిదారులను ఎంపిక చేసి, వారి వివరాలను పై అధికారులకు పంపించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. రాధమ్మ, ఎం. రమణ, టి. గీత లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:

ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల



ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు.
జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు



చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు నవభారత్ సహకారం అభినందనీయం

### వాష్ రూమ్స్ ను ప్రారంభించిన తహశీల్దార్ ప్రసాద్

బూర్గంపహాడ్, జనవరి 29 (ప్రజా జ్యోతి):

బూర్గంపహాడ్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో



వాష్రూమ్స్ ఏర్పాటుకు పాల్వంచ నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అందించిన సహకారం అభినందనీయమని తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ అన్నారు. గురువారం పాఠశాలలో ఆయన పాఠశాల హెచ్ఎం గీతాజ్యోతితో కలిసి వాష్రూమ్ను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో నవభారత్ సహకారం అందించిందన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలు, పరికరాలు, విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు ఉపాధ్యాయులను నియమించారని, ఉచిత ట్యూషన్ ఏర్పాటుకు సైతం సహకరించారన్నారు. 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతుంటే వాష్రూమ్స్ పాటు హ్యాండ్వాష్ సౌకర్యాలు కూడా కల్పించారన్నారు. భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నవభారత్ కంపెనీ ప్రతినిధులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నవలిమిటెడ్ హెడ్సీఎస్ఆర్ సీహెచ్.శ్రీనివాసరావు, లైసెన్ ఆఫీసర్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ కరుణాకర్, సీఎస్ఆర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### ఎంపీడీవో జమలారెడ్డి

బూర్గంపహాడ్, జనవరి 29 (ప్రజా జ్యోతి):

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరిక ధేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సీఎం కప్ 2025–26లో భాగంగా ఏర్పాటు చేసిన మండలస్థాయి క్రీడా పోటీలను తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎస్సై మేడా ప్రసాద్, సర్పంచ్ మందా నాగరాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికితీసేలా ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు 300 మందికి పైగా క్రీడాకారులు హాజరవ్వగా నాలుగు క్లస్టర్లను విభజించి అండర్ 18 వాలీబాల్, ఖోఖో, కబడ్డీ విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన క్రీడల్లో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఖోఖో బాలికల విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ,



సారపాక ద్వితీయ, బాలుర విభాగంలో పినపాక పట్టీనగర్ ప్రథమ, బూర్గంపహాడ్ ద్వితీయ,వాలీ బాల్ బాలుర విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, సారపాక ద్వితీయ, బాలికల విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, మోరంపల్లిబంజర్ ద్వితీయ, కబడ్డీ బాలికల విభాగంలో బూర్గంపహాడ్ ప్రథమ, మోరంపల్లిబంజర ద్వితీయ, బాలుర విభాగంలో పినపాక పట్టీనగర్ ప్రథమ, మోరంపల్లిబంజర్ జట్లు ద్వితీయ స్థానాల్లో గెలుపొందాయి. విజేతలకు ఎంపీడీవో, తహశీల్దార్, సర్పంచ్ల సమక్షంలో మెమోంటో, షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ బానోత్ కృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వైభవంగా పసుపు రాట కార్యక్రమం

చర్ల , జనవరి 29:(ప్రజా జ్యోతి):

చర్ల మండలంలో గురువారం మాఘ మాస శుక్ల పక్ష భీష్మ ఏకాదశి



సందర్భంగా తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో పసుపు రాట కార్యక్రమం ఉదయం 8 గంటల 45 నిమిషాలకు అత్యంత వైభవంగా నిర్వహించారు . వచ్చే నెల ఫిబ్రవరి 15, 16 తేదీల్లో జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి శ్రీకారం చుట్టుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు, నిర్వాహకులు శ్రీమాన్ యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.అర్చకులు భాను ప్రకాష్ వైదిక క్రియ నిర్వహణ చేశారు. తేగడ గ్రామానికి చెందిన మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పూజలో పాల్గొన్న మహిళా భక్తులకు ఆలయ నిర్వాహకులు పండ్లు, తాంబూలాలు అందజేశారు. గురువారం నుంచి మహా శివరాత్రి వైదిక కార్యక్రమాలకు సంబంధించిన అంకురారోపణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అని ఆలయ కమిటీ వారు తెలియచేసారు .ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో దినసరపు సత్యవతి, పుష్పవతి, దమయంతి, హైమవతి, చంద్రుగొండ సూరమ్మ, పేకేటి మాధురి, సాయి శృతి, విద్యశ్రీ, యల్లమందల నాగవేణి, జ్యోత్స్న రమణి, భావన, సోమేశ్వరి, పొన్నపు పావని, మద్ది సత్యవతి, లక్ష్మీ, లక్ష్మీబాయి, అశ్విని, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## బోలోరా డీకొని ఇరువురికి తీవ్ర గాయాలు

నేలకొండపల్లి, జనవరి 29 ప్రజాజ్యోతి:

రోడ్డు ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలైన ఘటన మండలం లో





చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని (కోనాయిగూడెం) అండర్పాస్ వద్ద బోలోరా వాహనం బైక్ ను డీకొట్టింది. ఖమ్మం నుంచి నేలకొండపల్లి వస్తున్న బోలోరా వాహనం, నేలకొండపల్లి నుంచి ఖమ్మం వెళ్లేందుకు హైవే సర్వీస్ రోడ్డు వైపు వెళ్తున్న బైక్ ను అండర్ పాస్ వద్ద డీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజస్థాన్ కు చెందిన వినాయక విగ్రహాల తయారీదారుడు కైలాస్, ఖమ్మం కు చెందిన రాజశేఖర్ లకు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం బమ్మం తరలించారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బూర్గంపహాడ్,జనవరి29 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ



నాయకులు గురువారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.మంత్రిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,ఇంగువ రమేష్,దారం కోటిరెడ్డి తదితరుల ఉన్నారు.

## 2వ రోజు 88 నామినేషన్లు దాఖలు





ఇల్లందు, జన్వరి 29, ప్రజాజ్యోతి:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 2వ రోజు గురువారం 88 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల కోసం 3 కేంద్రాలలో 8 టేబుల్స్ లను ఏర్పాటు చేశారు. ఈనెల 28న కేవలం ఒక్క నామినేషన్ వేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వెంకన్న బాబు పర్యవేక్షణలో సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.



## నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

### రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్లు

**పరకాల, జనవరి 29, (ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలలో గురువారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా





ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ సక్రమంగా జరుగుతోందా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినారా అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై కూడా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో బుధవారం ఐదుగురు నామినేషన్ దాఖలు చేసుకోగా రెండవ రోజు గురువారం 39 మంది నామినేషన్లు దాఖలు చేసుకున్నారు. శుక్రవారం బి ఆర్ ఎస్, బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్లు కూడా నామినేషన్లు వెయ్యనున్నారు.

## పరకాల మున్సిపల్ ఎన్నికల ఫామ్-ఎ కలెక్టర్‌కు అందజేత

**హన్మకొండ జిల్లా ప్రతినిధి,జనవరి 29, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఫామ్–బి నోటీసులు జారీ చేసే అధికార ప్రతినిధిగా



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కు అధికారికంగా సమాచారం అందజేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలిసి సంబంధిత నియామక వివరాలను సమర్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి భూసేకరణ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడుకు అధికారికంగా అప్పగించారు. ఈ భూముల అప్పగింత కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విమానయాన విభాగం డైరెక్టర్ భారత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే రవాణా, రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు / భవనాలు మరియు రవాణా శాఖల సీనియర్ అధికారులు, భారత విమానాశ్రయాల అథారిటీ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, దేశంలో ప్రాంతీయ వైమానిక అనుసంధానాన్ని విస్తృతంగా పెంచుతూ సామాన్య ప్రజలకు విమాన ప్రయాణాన్ని సులభతరం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మామునూరు విమానాశ్రయాన్ని త్వరితగతిన కార్యాచరణలోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. భూసేకరణను సమయపాలనతో, సమర్థవంతంగా పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. భూముల అప్పగింత అనంతరం మామునూరు విమానాశ్రయ అభివృద్ధి వ్యయం మొత్తాన్ని భారత విమానాశ్రయాల అథారిటీ భరిస్తుందని తెలిపారు. ప్రతిపాదిత ప్రాజెక్టులో 2,500 మీటర్ల రన్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, అగ్నిమాపక మరియు భద్రతా సదుపాయాలు, అనుబంధ మౌలిక వసతుల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి 2 నుండి 2.5 సంవత్సరాలలో విమానాశ్రయాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మామునూరు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని కాకతీయుల శిల్పకళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపకల్పన చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇది కేవలం రవాణా సదుపాయంగా కాకుండా, ప్రాంతీయ గుర్తింపును ప్రతిబింబించే ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

# తండ్రి సంకల్పం .. తనయుడు విజయం



**ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు, ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు**

**సేవయే పరమావధిగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ నారగాని రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సేవలో నాన్న అడుగుజాడలు ఆశయంలో పేదల సంక్షేమం. వెరసి డాక్టర్ నారగాని రాంప్రసాద్.కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో పుట్టి, నేడు వేలాది మందికి ప్రాణదాతగా నిలుస్తున్న ఆద్య హాస్పిటల్ అధినేత డాక్టర్ నారగాని రాంప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఆద్య హాస్పిటల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

**వంశీయుల వారసత్వం – సేవా గుణం:**

నారగాని సత్యనారాయణ,సామ్రాజ్యం దంపతుల ప్రథమ సంతానమైన రాంప్రసాద్, ఒక సామాన్య కుటుంబం నుండి అసామాన్య స్థాయికి ఎదిగారు.తండ్రి సత్యనారాయణ తొలినాళ్లలో గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యుడిగా సేవలందిస్తూ, తదుపరి ఆర్టీసీ కండక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. తండ్రి వృత్తిరీత్యా ఎంతోమంది పేద రోగులకు చికిత్స అందించడం చూస్తూ పెరిగిన రాంప్రసాద్ లో, చిన్ననాటే "ప్రజా సేవ" అనే బీజం బలంగా నాటుకుంది.

**తండ్రి సంకల్పం – తనయుడి విజయం:**

తన కుమారుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండి, నిరుపేదలకు వైద్య సేవలు అందించాలన్న తండ్రి ఆకాంక్షను నెరవేర్చేందుకు రాంప్రసాద్ అహర్నిశలు శ్రమించారు. తండ్రి పర్యవేక్షణలో పెరిగిన ఆయన, కష్టపడి చదివి వైద్య విద్యను పూర్తి చేసి, నేడు ఒక ప్రతిష్టాత్మక హాస్పిటల్ అధినేతగా ఎదిగారు.

**ఆద్య హాస్పిటల్బడుగు బలహీన వర్గాల అండ:**

ఖమ్మం నగరంలో ఆద్య హాస్పిటల్ స్థాపించిన నాటి నుండి డాక్టర్ రాంప్రసాద్ కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా, మానవీయ కోణంలో వైద్యం అందిస్తున్నారు.ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తూ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు.నా తండ్రి నేర్పిన సేవా దృక్పథమే నన్ను ఈ స్థాయికి చేర్చింది. పేద ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ, వారి ప్రాణాలు కాపాడడమే నా జీవితాశయం. నా పుట్టినరోజు సందర్భంగా నాపై అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

**ఘనంగా డాక్టర్ నారగాని రాంప్రసాద్ వేడుకలు:**

పుట్టినరోజు సందర్భంగా హాస్పిటల్



సిబ్బంది, మిత్రులు మరియు కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని ఆయనను ఆశీర్వదించారు. జిల్లాలోని పలువురు ప్రముఖులు, రోగులు హాస్పటల్ సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**పల్లిపాడు నుండి ఆద్య హాస్పిటల్ వరకు డాక్టర్ నారగాని రాంప్రసాద్ స్ఫూర్తిదాయక ప్రస్థానం**

సేవకు స్వగ్రామమే పునాదిగా, లక్ష్యానికి పట్టుదలే ఊపిరిగా ఎదిగిన అరుదైన వ్యక్తిత్వం డాక్టర్ నారగాని రాంప్రసాద్. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో జన్మించిన ఆయన, తన ప్రాథమిక విద్యనంతా (1వ తరగతి నుండి 10వ తరగతి వరకు) స్వగ్రామమైన పల్లిపాడు లోనే పూర్తి చేశారు. మట్టి మనుషుల మధ్య పెరిగిన ఆయనకు, గ్రామీణ ప్రజల కష్టాలు,వైద్య అవసరాలపై చిన్నతనం నుండే అవగాహన ఏర్పడింది. పదో తరగతి అనంతరం ఉన్నత విద్య కోసం ఖమ్మం చేరుకున్న ఆయన, స్థానిక స్కాలర్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. వైద్యుడిగా మారి పేదలకు సేవ చేయాలన్న తండ్రి సత్యనారాయణ ( రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్) సంకల్పానికి అనుగుణంగా, ఖమ్మంలోని ప్రముఖ మమత మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్,ఎండి పట్టాలను విజయవంతంగా అందుకున్నారు. సొంత జిల్లాలోనే అత్యున్నత వైద్య విద్యను అభ్యసించి, అదే గడ్డపై ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకోవడం ఆయనకు ప్రజలపై ఉన్న మమకారానికి నిదర్శనం.

గురువారం పుట్టినరోజు సందర్భంగా ఆద్య హాస్పిటల్‌లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. "నా చదువు, నా ఎదుగుదల అంతా నా సొంత జిల్లా ప్రజల మధ్యే సాగింది. పల్లిపాడులో మొదలైన నా ప్రయాణం, నేడు ఆద్య హాస్పిటల్ ద్వారా వేలాది మందికి వైద్యం అందించే స్థాయికి చేరినందుకు గర్వంగా ఉంది. నిరంతరం ప్రజా సేవలోనే నా జీవితం అంకితం" అని భావోద్వేగంగా పేర్కొన్నా డా నారగని రాంప్రసాద్

## అదృష్టంతో విజయం వరించదు

మొదటిపేజీ తరువాయి..

దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా



అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేధస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

మొదటిపేజీ తరువాయి..

జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్–మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.

## జీడీపీ 6.8శాతం నుంచి 7.2శాతం వృద్ధి

మొదటిపేజీ తరువాయి..

ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే. 2026–27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగుతోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950–51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8–7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025–2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967